
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
బుధవారం ● 2 ఆగస్టు 2017



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ఆలేరులో ప్రత్యేక వాహనంతో శ్రీవిద్య ర్యాలీ

ఎవరెస్టు పర్వతారోహకురాలు శ్రీవిద్యను అభినందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

ఆలేరులో విజయోత్సవ ర్యాలీ

20

గంధమల్లకు.. దారేది..

జిల్లాలోని తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి దారి కనిపించడంలేదు. నదీజలాలు లేని యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు అడ్డుకుంటున్నారు.. తాతలు.. తండ్రుల కాలం నుంచి భూమినే నమ్ముకుని జీవిస్తున్న తమను సాగుచేసుకుంటున్న భూమికి.. నివసిస్తున్న ఊరికి దూరం చేస్తే ఎట్లా బతకాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పునరావాస చర్యలపై ఎటువంటి హామీ లేకుండా భూములు సర్వే చేస్తే ఎలా అంటూ సర్వే పనులను అడ్డుకున్నారు. భూమికి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ యోగ్యమైన భూమి, ఇంటికో ఉద్యోగంతో పాటు పూర్తిస్థాయి పునరావాస కార్యక్రమాలు చేపట్టిన తర్వాతే భూసేకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

వివరాలు స్ప్రెడ్ లో...

- నిర్వాసితుల ఆందోళన బాట..
- భూసేకరణ సర్వే అడ్డగింత..
- ప్రత్యామ్నాయంగా భూమికి భూమి.. ఇంటికో ఉద్యోగానికి నిర్వాసితుల డిమాండ్
- పునరావాసం ఊసే లేకుండా సర్వేపై ఆగ్రహం



గంధమల్ల రిజర్వాయర్ ప్రతిపాదిత చెరువు

ముంపు ప్రభావిత గంధమల్ల గ్రామం

ప్రభుత్వ ఆసుపత్రిలో

వైద్యుల ఘర్షణ

- పరస్పరం పోలీసులకు ఫిర్యాదు
- కలెక్టర్‌కు గర్భిణుల ఫిర్యాదు
- ఆర్డీవో విచారణ

3





ఆసుపత్రిలో సుభాషిణిని విచారిస్తున్న ఆర్డీవోసూరజ్ కుమార్, ఇన్‌సెట్లో స్వాతిప్రియాంక

సౌదీ రోడ్డు ప్రమాదంలో రామన్నపేట వాసి

దుర్మరణం

19

యాదాద్రిలో నేటి నుంచి పవిత్రోత్సవాలు

స్వామి 33 రోజుల హుండీల ఆదాయం రూ.76.93లక్షలు

8

పాఠశాల విద్యకు

డిటెన్షన్ !



- కసరత్తు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- 5, 8 తరగతులకు కామన్ పరీక్షలు..
- తప్పితే.. మళ్లీ అదే తరగతి
- ఇది నిర్బంధ విద్యకు విఘాత మంటున్న ఉపాధ్యాయ సంఘాలు
- విద్యా ప్రమాణాల పెంపునకే అంటున్న సర్కార్



8



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉడకని అన్నం.. నీళ్లచారు.. రుచీపచీ లేని కూరలను మధ్యాహ్న భోజనంలో వండిస్తున్నారా? కట్టెల పొయి మీద వంట చేస్తున్నారా? ఇక నుంచి వీటికి కాలం చెల్లినట్లే. మధ్యాహ్న భోజన నాణ్యత మీద విద్యాశాఖ దృష్టి సారించింది. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు మధ్యాహ్న భోజనాన్నే అస్త్రంగా ప్రయోగించబోతోంది. దీనిని పటిష్ఠంగా అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు తావు లేకుండా కార్యాచరణ రూపొందించింది. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

- సంస్థాన్‌నారాయణపురం

ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి..

- నాణ్యతగా మధ్యాహ్న భోజనం
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీలు
- రాయితీపై వంట సిలిండర్లు





మధ్యాహ్న భోజనం వండుతున్న దృశ్యం

యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 901 ప్రభుత్వ పాఠశాలల ఉన్నాయి. అందులో ప్రాథమిక పాఠశాలలు 487, ప్రాథమికోన్నత పాఠశాలలు 129, ఉన్నత పాఠశాలలు 285 ఉన్నాయి. వీటిలో మొత్తం 1 లక్షా 7 వేల 951 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఆదేశాలను జారీ చేసింది. ఈ కమిటీల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉండాలని నిర్ణయించింది మధ్యాహ్న భోజనం వడ్డించే ఏజెన్సీలు మెను ప్రకారం వడ్డిస్తున్నారా? లేదా? అన్న విషయాన్ని ఈ కమిటీలు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

భోజనానికి వండుతున్న బియ్యం, ఇతర వంట సా వ ం గ్రి తూకం వేసి రిజిస్ట్రర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. వంట పూర్తయిన తర్వాత ఆ వంటకాలను రుచి చూసి తమ అభిప్రాయాలను కూడా రిజిస్ట్రర్‌లో నమోదు చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించేలా నిర్వాహకులకు సూచనలు, సలహాలను ఈ కమిటీలు ఇవ్వాలని ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో పేర్కొంది.

రాయితీ ప్రధానోపాధ్యాయుడి ఖాతాలోకి..

పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన విధుల నుంచి తమను తప్పించాలని ప్రధానోపాధ్యాయులు పలుమార్లు విద్యాశాఖకు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదు.ఉన్నతాధికారులు ప్రధానోపాధ్యాయులకే పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఇకనుంచి భోజనం తయారీకి వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ల రాయితీ నగదును ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయుడి పేరిట ఉన్న ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోనున్నారు.



ఈ నిబంధనలు పాటించాల్సిందే..

ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం వివరాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డు మీద రాయాలి. ప్రభు త్వం నిర్ణయించిన మెను ప్రకారం భోజనం అందించాలి. వారంలో మూడు రోజులు విద్యార్థులకు విధిగా కోడి గుడ్లు అందించే విధంగా ఏజెన్సీ నిర్వహకులతో ప్రధానోపాధ్యాయుడు లిఖిత పూర్వకంగా ఒప్పందం చేసుకోవాలి. ముందుగా మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల సిబ్బంది రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలి. భోజనం తయారీ నాణ్యతగా ఉండేలా కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలి. విద్యార్థులు తాగే నీరు కలుషితం కాకుండా చూడాలి.

విద్యార్థుల ఆధార్ నమోదు చేయాలి. భోజన పథకం అమలులో పాఠశాల యాజమాన్య కమిటీలు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల సమక్షంలో బియ్యాన్ని తూకం వేసి రిజిస్ట్రర్‌లో నమోదు చేయాలి. అధికారులు తనిఖీలో బియ్యం తూకంలో తేడా వస్తే అందుకు ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలి. భోజనం చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. భోజనం తయారీలో ఏజెన్సీ నిర్వహకులు నాణ్యమైన పదార్థాలు ఉపయోగించే విధంగా ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలి. ప్రతి నెలా 8వ తేదీ లోగా ఏజెన్సీ నిర్వహకులకు బిల్లులను చెలించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

గృహాలన్నింటికీ త్వరలో అసెస్మెంట్లు

- మునిసిపల్ ఆర్ఓ ఖాజా ఆరిపుద్దీన్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి : జీఐఎస్ సర్వేఎంతవరకు వచ్చింది?

ఆర్ఓ : జీఐఎస్ సర్వే పట్టణంలో 80శాతం వరకు పూర్తయింది. విలీన గ్రామాల్లో సర్వే చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి : ఈ సర్వే ఎంతవరకు ఉపయోగకరం?

ఆర్ఓ : పట్టణంలో ప్రధానంగా మునిసిపల్ సిబ్బందిచే సర్వే చేస్తే ఎటువంటి పొరపాట్లు జరిగే అవకాశం ఉండదు. సిబ్బంది కొరత కారణంగా గతంలో వి-మ్యాక్స్ సొల్యూషన్స్ అనే ప్రైవేట్ సంస్థకు సర్వే బాధ్యతలను అధికారులు అప్పగించారు.ఈ సర్వేలో కూడా కొన్ని తప్పులు దొర్లినట్లు కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారు. త్వరలో వాటిని సరిచేస్తాం.

ఆంధ్రజ్యోతి: ప్రకాశంబజార్‌లో మడిగెల వేలం విషయం ఎంత వరకు వచ్చింది?

ఆర్ఓ : 2016లో జరిగిన వేలం ప్రక్రియ కోర్టు పరిధిలో ఉంది. దాని గురించి నేనేమీ చెప్పలేను.

ఆంధ్రజ్యోతి : జియో ట్యాగింగ్ అంటే ఏమిటి?

ఆర్ఓ : ఆన్‌లైన్‌లో నమోదై ఉన్న గృహాలకు మాత్రమే జియో ట్యాగింగ్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేస్తున్న జియో ట్యాగింగ్ పూర్తి కావస్తుంది. ఆన్‌లైన్‌లో నమోదైన గృహాల వద్దకు సిబ్బంది వెళ్లి ఆయా ఇళ్లను రెండు విధాలుగా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. దీంతో ఇంటి కొలతలతో పాటు ఫోటో కూడా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది.

ఆంధ్రజ్యోతి: పేరు మార్పిడికి అసెస్మెంట్ల దరఖాస్తులు ఆలస్యం అవుతున్నాయి. దీనికి కారణం..

ఆర్ఓ : సిబ్బంది కొరత మూలంగా గతంలో ఆలస్యం జరిగింది. ప్రస్తుతం మెరుగైంది.

ఆంధ్రజ్యోతి : ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో లక్ష్యం సాధించారా?

ఆర్ఓ : గత సంవత్సరం మార్చిలో ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ అనే పథకం ఉంది. ఈ సారి కూడా ఆ పథకం వస్తుందేమోనన్న ఆశతో చాలా మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లించలేదు. అయినప్పటికీ ఉద్యోగులను,సిబ్బందిని బృందాలుగా ఏర్పడి వసూళ్ల కార్యక్రమం చేపట్టాం. 70 శాతం పైగా వసూలు చేశాం.

ఆంధ్రజ్యోతి: అద్దె బకాయిల పరిస్థితి ఏమిటి?

ఆర్ఓ: మునిసిపల్ మడిగెలకు సంబంధించి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. నోటీసులకు స్పందించకపోతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా షాపులను సీజ్ చేసేందుకు వెనకాడం.

- రామగిరి

కొంగు బంగారం సుంకిశాల వేంకటేశ్వరుడు

మన దేవాలయం



వలిగొండ:మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో వేంకటేశ్వరస్వామి భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. ప్రవాస భారతీయుడు పైల్ల మల్లారెడ్డి కోట్లాది రూపాయాలు వెచ్చించి సుంకిశాలలో కలియుగ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారు. స్వామివారికి నిత్యం శాస్త్రోక్తంగా అభిషేకాలు, పారాయణాలు జరుగుతాయి. వివాహం కాని వారు, సంతానం కలగని వారు, నిరుద్యోగులు స్వామివారిని దర్శించుకుంటే శుభం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ప్రతి సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలను డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తారు.

మహిమ గల దేవుడు



ఈ ఆలయంలోని వేంకటేశ్వర స్వామి మహిమగల దేవుడు. కోరిన కోర్కెలు నెరవేరుతున్నాయని ఎందరో భక్తులు ఈ ఆలయానికి మళ్లీ వస్తున్నారు. ఆలయ బ్రహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం.

- సంతోష్ కుమారాచార్యులు, దేవస్థానం ప్రధాన అర్చకుడు


విధులు సమానం.. జీతంలో వ్యత్యాసం



వలిగొండ: వైద్య ఆరోగ్య శాఖలో రెండో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కార్యకర్తలకు వేతనంలో అన్యాయం జరుగుతుంది. 10 ఏళ్లుగా పనిలో ఏఎన్ఎంలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి జీతంలో వ్యత్యాసం కొనసాగుతోంది. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా పాలకులు అమలు చేయకపోవడంపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఎదురవుతోంది.

రెండో ఏఎన్ఎంలకు ఇన్సూరెన్స్ సదుపాయం, మెటర్నిటీ లీవ్స్, మెడికల్ రియింబర్స్‌మెంట్ వర్తింపజేయనందున నిరాశతో ఉన్నారు. పని బారుడు జీతం మూరెడు అన్నట్లు తమ పరిస్థితి ఉందని ఉద్యోగులు బాధపడుతున్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంల ఇన్సూరెన్స్ సదుపాయం, మెటర్నిటీ లీవ్స్, మెడికల్ రియింబర్స్‌మెంట్ వర్తింపచేయాలి. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. ఉద్యోగులను పర్మినెంట్ చేసి న్యాయం చేయాలి.

- బోనగిరి సత్యనారాయణ, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

చికిత్సపొందుతూ యువకుడి మృతి



మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బాలకృష్ణారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రానికి చెందిన నక్క శివగౌడ్ (25) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై అపస్మారకస్థితికి చేరుకున్నాడు. అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, నక్క శివ మృతదేహాన్ని యువతెలంగాణ రాష్ట్రకన్వీనర్ జిట్టా బాలక్రిష్ణారెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

● రూ. 2లక్షల విలువైన బంగారం, నగదు అపహరణ

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఏలే సత్తయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనారోగ్యంతో బాధ పడుతున్న సత్తయ్య చికిత్స నిమిత్తం ఆదివారం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. మంగళవారం ఉదయం చుట్టు పక్కల వారు చోరీ జరిగిన విషయం గుర్తించి సత్తయ్యకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న సత్తయ్య ఇంటికి చేరుకుని లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న 6 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 6వేల నగదు చోరీ జరిగినట్లు గుర్తించారు. విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ మల్లేశ్వరి ఘటనా స్థలాన్ని సందర్శించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీంతో అన్వేషించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని చిమిర్యాల గ్రామంలో మంగళవారం విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందింది. చిమిర్యాల గ్రామానికి చెందిన మడిగెల మల్లయ్య బావి దగ్గర అదే గ్రామానికి చెందిన ఆరుట్ల సోమయ్య గేదెలను మేపుతుండగా ఆరుట్ల గణేష్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ వైరును తాకి షాక్‌కు గురైంది. అక్కడికక్కడే మృతి చెందింది. గేదెను రక్షించేందుకు వెళ్లిన సోమయ్య సైతం విద్యుత్ షాక్‌కు గురై తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. స్తంభాలపై ఉన్న వైర్‌ను కడీకి కట్టడంతో ఆ వైర్‌కు కరెంట్ సరఫరా జరిగి ప్రమాదం జరిగినట్లు ఆరుట్ల మల్లేష్, గణేష్‌లు ఆరోపించారు. విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఘర్షణ

● కలెక్టర్‌కు గర్భిణుల ఫిర్యాదు ● ఆర్డీవో విచారణ


విచారణ నిర్వహిస్తున్న ఆర్డీవో

చౌటుప్పల్ రూరల్: ఆసుపత్రికి వచ్చే రోగులకు స్వాంతన చేకూర్చుతూ ఆదర్శంగా ఉండాల్సిన వైద్యులే ఘర్షణ పడ్డారు. రోగుల ముందే ఒకరినొకరు దూషించుకున్నారు. చివరకు వారి ఘర్షణ పోలీస్ స్టేషన్‌కు చేరింది. మరోవైపు తమ పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గర్భిణులు యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్డీవో సూరజ్‌కుమార్, డీసీహెచ్ కోట్యానాయక్ మంగళవారం విచారణ నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 15 రోజుల క్రితం గైనకాలజిస్టుగా స్వాతి ప్రియాంక బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసే సూపరింటెండెంట్ సుభాషిణితోపాటు మరో ముగ్గురు వైద్యులు స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై స్వాతి ప్రియాంక, మిగతా వైద్యుల మధ్య వారం రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణికి స్కానింగ్ అవసరం ఉందని అనస్తీషియా డాక్టర్ శ్రీధర్ ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేశాడు. ఈ విషయంపై స్వాతి ప్రియాంక శ్రీధర్‌ను ప్రశ్నించారు. గర్భిణికి స్కానింగ్ అవసరమో కాదో నిర్ణయించే బాధ్యత తనదని, అనవసరంగా స్కానింగ్ పేరిట ప్రైవేటు ఆసుపత్రులకు వారిని పంపడం సరికాదని వాగ్వాదానికి దిగారు. రోగుల ముందే ఇరువురు వైద్యులు గొడవపడ్డారు. ఒకరినొకరు దూషించుకున్నారు. తనను డాక్టర్ శ్రీధర్ అసభ్య పదజాలంతో దూషించాడని స్వాతి ప్రియాంక స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అదే విధంగా గర్భిణులు, డాక్టర్ స్వాతి ప్రియాంక యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్‌కు సైతం ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో సూరజ్ కుమార్, డీసీహెచ్ కోట్యా నాయక్ ఆసుపత్రిలో విచారణ నిర్వహించారు. గర్భిణులు, ఫి ర్యాదుదారులు, వైద్యులను వారు విచారించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూరజ్ కుమార్ మాట్లాడుతూ, జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించామని, నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో రోగులకు సరైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విచారణలో తహసీల్దార్ షేక్ అహ్మద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి పాల్గొన్నారు. కాగా, కోర్టు అనుమతితో విచారణ నిర్వహించి కేసు నమోదు చేస్తామని సీఐ నవీన్ కుమార్ తెలిపారు.

సహకరించనందుకే కక్ష పెంచుకున్నారు



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నలుగురు వైద్యులు స్థానికంగా ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. ఇక్కడకు వచ్చే గర్భిణుల కు స్కానింగ్‌లు వారి ఆసుపత్రిలో నే నిర్వహించేలా రిఫర్ చేయాలని, అదే విధంగా ప్రసవాలు వారి ఆసుపత్రిలోనే జరిగేలా గర్భిణులకు చెప్పాలని నాపై ఒత్తిడి తెస్తున్నారు. రిఫర్ చేస్తే వాటాలు అందిస్తామని ప్రలోభపెడుతున్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన తనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, అనాస్తీషియా డాక్టర్ శ్రీధర్ కక్ష పెంచుకున్నారు. మహిళా వైద్యురాలని చూడకుండా శ్రీధర్ తనను రోగుల ముందే అగౌరవ పరిచి, బూతులు తిట్టాడు. అతడిపై చట్టపర చర్యలు తీసుకోవాలి.

- స్వాతి ప్రియాంక, బాధిత వైద్యురాలు

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన పీడీ


వివరాలు తెలుసుకుంటున్న పీడీ

మోత్కూరు: మండలంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కుళ్లిన కోడిగుడ్లు, ముక్కిన కారం, పురుగు పట్టిన చింతపండు, బియ్యంతో భోజనం అందిస్తున్న కొండగడప అంగన్‌వాడీ కేంద్రం-2ను మంగళవారం ఐసీడీఎస్ పీడీ శారద తనిఖీ చేశారు. కుళ్లిన గుడ్లు, నాణ్యత లేని ఆహార పదార్థాలు తినలేమని లబ్ధి దారులు జూలై 29న ఆందోళన చేసిన నేపథ్యంలో ఆ మె మంగళవారం కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించగా ఉండాల్సిన గుడ్ల కన్నా 71 గుడ్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్ ఎ.ప్రమీలను ప్రశ్నించగా, సరైన సమాధానం చెప్పలేదు. కుళ్లిన గుడ్లు ఉన్నట్టు తేలడంతో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఆయా మంగమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే వారిని పిలిపించి విచారించారు. కుళ్లిన గుడ్లు, నాణ్యత లేని ఆ హార పదార్థాలు తినలేకపోతున్నామని వారు ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. టీచర్‌ను ఎందుకు అడగలేదని ఆమె ప్రశ్నించగా తాము ఎన్నిమార్లు అడిగినా అంగన్‌వాడీ టీచర్ పట్టించుకోవడం లేదని సరిత, లక్ష్మీ, మహేశ్వరి, స్వర్ణలత చెప్పారు. కారం, చింతపండు, బియ్యం, పప్పు పరిశీలించారు. రికార్డులు సీజ్ చేసి తీసుకెళ్లారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తాను సెలవులో ఉన్నందున వెంటనే కేంద్రాన్ని తనిఖీ చేయలేకపోయానన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన అవకతవకలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతానన్నారు. సూపర్ వైజర్లు సావిత్రి,మంగమ్మ ఆమె వెంట ఉన్నారు.

తెలుగు భాషా చైతన్య సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మత్స్యగిరి



మోత్కూరు: తెలుగు భాషా చైతన్య సమితి నల్లగొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కోమటి మత్స్యగిరి నియమితులయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన త్యాగరాయ గానసభలో తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.బ డేసాబ్ మత్స్యగిరికి నియామకపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మత్స్యగిరి విలేకరులతో మాట్లాడుతూ తెలుగు భాషా వికా సానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, ప్రధానకార్యదర్శి కల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు: మోత్కూరు సంతోష్ డిగ్రీ కళాశాలలోని కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలో డిగ్రీలో చేరడానికి సెప్టెంబర్ 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆ సెంటర్ కోఆర్డినేటర్ టి.లక్ష్మయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. పూర్తి వివరాలకు 9963992468లో సంప్రదించాలని కోరారు.

జర్నలిస్టుల సభ్యత్వ నమోదు

మోత్కూరు: మండల కేంద్రంలో మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జహంగీర్ తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టు ఎస్ ఎన్.చారికి అందజేశారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూతనిస్తున్న సీఎం


సభ్యత్వం అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

మోత్కూరు: పేద విద్యార్థులు ఉన్నత విద్యన భ్యసించడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ చేయూతనిస్తున్నారని టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని దత్తప్పగూడెంలో మంగళవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదవడానికి బ్యాంకులు, కార్పొరేషన్ల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు బండి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర్ల నర్సయ్య, టీఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి ఎలుగు సత్తయ్య, గుండుయాదయ్య, ఎలుగు యాదయ్య, పి. రాములు, ఎల్.ఉదయ్, సాజిద్, ఎం.వెంకటేష్, పరశు రాములు, ఎం.నర్సింహ, ప్రవీణ్, రమేష్, వి.శ్రీకాంత్, రహీంపాషా తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికాల్వలో భారీ వర్షం

అడ్డగూడూరు: మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. గట్టుసింగారం, మానాయకుంట, వెల్దేవి, ఆజింపేట, అడ్డగూడూరులో ఓ మోస్తరు వర్షం కురవగా, ధర్మారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లో భారీవర్షం కురిసింది. దాదాపు గంటసేపు వర్షం కురవడంతో ధర్మారం నుంచి లక్ష్మీదేవి కాల్వ వరకు వరద నీరు సుమారు రెండు కిలోమీటర్ల మేర పొలాల మీదుగా ప్రవహించి మూసీలో కలుస్తుంది. వరద నీరు పొలాల మీదుగా వెళ్లకుండా ఫీడర్ ఛానళ్ల నిర్మాణం చేపట్టి బిక్కేరు వాగులోకి మళ్లిస్తే భూగర్భ జలాలు పెరిగి పంటలకు ఉపయోగముంటుందని రైతులు తెలిపారు. ధర్మారం చెరువు అలుగు నుంచి ఒక కాల్వ, లక్ష్మీదేవికాల్వ అవుసలి కిష్టయ్య మడుగు నుంచి మరో కాల్వ నిర్మించి బిక్కేరు వాగులోకి మళ్లించాలని రైతులు కోరుతున్నారు.


లక్ష్మీదేవికాల్వలో పొలాల మీదుగా ప్రవహిస్తున్న వరద నీరు

డిటెన్షన్ విధానం మానుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రాథమిక, ఉన్నత విద్యారంగాల్లో డిటెక్షన్ విధానం తీసుకవచ్చి విద్యార్థులకు విద్యను దూరం చేసే ఆలోచనను మానుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 5, 8 తరగతుల్లో డిటెక్షన్ విధానం తీసుకరావడంతో విద్యార్థుల్లో డ్రాపవుట్స్ పెరిగే అవకాశముందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అసలే పేదరికంతో కొట్టుమిట్టాడుతుంటే డిటెన్షన్ విధానం వారి పాలిట శాపంగా మారే ప్రమాదముందన్నారు.

మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాలి

● జేసీ రవినాయక్

ఆలేరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం 3వ విడత ద్వారా అన్ని శాఖల అధికారులు , ఉద్యోగులు, సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ప్రభుత్వ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం ఆలేరులో సివిల్ సప్లై ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంలో ఆయన పాల్గొని ప్రభుత్వ గోదాం ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలని కోరారు. అనంతరం జేసీ అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ క్యాసగల్ల అనసూయ, జిల్లా సివిల్ సప్లై అధికారిని సంధ్యారాణి, జిల్లా మేనేజర్ సత్యం, ఏసీఎస్‌వో బ్రహ్మారావు, తహసీల్దార్ విజయ్‌కుమారి, ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్, డీపీలు విజయసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, రమాకాంత శర్మ, శ్రీవాణి, ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



హరితహారంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ రవినాయక్

ప్రతీ మొక్కను సంరక్షించాలి

యాదాద్రి టౌన్: హరితహారంలో ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్క వ్యక్తిదని జాయింట్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వంగపల్లిలో హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నిరోషాజహంగీర్, ఉప సర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ కానుగు కవితబాలరాజు, నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ప్రభుత్వం : విప్

యాదాద్రి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో రష్యా దేశంలోని ఎత్తైన ఎలిబరస్ పర్వతాన్ని అధిరోహించిన గురుకుల విద్యార్థి బొల్లెద్దు శ్రీవిద్యను ఆమె పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. బొల్లెద్దు శ్రీవిద్య ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతాన్ని అధిరోహించి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు.

మొక్కల పంపిణీ

రాజాపేట: రాజాపేట మండలం జాల, కుర్రారం గ్రామాల్లో మంగళవారం అధికారులు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి 5 మామిడి మొక్కలను ఇతర పలాన్ని అందించే మొక్కలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల కనకలక్ష్మీ లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీ ఠాగూర్ నాగరాణి ప్రమోద్ సింగ్,ఎంపీడీవో రేవతమ్మ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీ సభ్యత్వాల నమోదు

రాజాపేట: రాజాపేట మండలం కాల్వపల్లి, నెమిల, నర్సాపూర్, జాల గ్రామాల్లో మంగళవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. సభ్యత్వ నమోదుతో టీఆర్‌ఎస్వీని బలేపేతం చేస్తున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ మోత్కుపల్లి నవీన్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఠాగూర్ భగత్ సింగ్ ,రాజు, వెంకట్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

డీలర్ల సమ్మె విరమణతో ప్రజాపంపిణీకితొలగిన ఇబ్బందులు

ఆలేరు: సమస్యల పరిష్కారంకు చౌకధరల దుకాణ డీలర్లు చేపట్టిన సమ్మెను ప్రస్తుతం విరమించడంతో ప్రజాపంపిణీ వ్యవస్థకు ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోయాయని జిల్లా సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆలేరులో నూతనంగా చేపడుతున్న సివిల్ సప్లై గోదాం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ డీలర్లతో పాటు గోదాం హమాలీలు సరుకులు సరఫరా చేసే గోదాం కాంట్రాక్టర్స్ వారి సమస్యల సాధనకు సమ్మె చేపట్టగా డీలర్లు ప్రస్తుతం సమ్మె విరమించారని త్వరలో హమాలీలు కాంట్రాక్టర్ల సమ్మె విరమణకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ చర్చలు జరుపుతున్నారని తెలిపారు. సమ్మె విరమణ కాగానే జిల్లాలోని 461చౌకధరల డీలర్లు సరుకుల పంపిణీ కోసం బ్యాంకుల్లో డీడీలు తీసి అందచేస్తారని ఈనెల 5వ తేదీ నుంచి వినియోగదారులకు సరుకుల పంపిణీ జరిపిస్తామని తెలిపారు.

గొలనుకొండలో స్కూల్ బస్సు అడ్డగింత

ఆలేరు: మండలంలోని గొలనుకొండ గ్రామస్థులు మంగళవారం ప్రైవేటు స్కూల్ బస్సు రాకుండా అడ్డుకుని వెనక్కి పంపారు. తమ విద్యార్థులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటారని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు గ్రామానికి స్కూల్ బస్సులు నడుపవద్దని కోరుతూ గ్రామంలోనే పాఠశాల సమీపంలోని రహదారిపై ఆందోళన నిర్వహించారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆలేరు: అసంఘటిత రంగంలోని ఆటో డ్రైవర్లు హమాలీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వాటి సమస్యలు పరిష్కరించాలని ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో జరిగిన ఇఫ్టూ డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాధించుకున్న చట్టాలను హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి సుదర్శన్, నాయకులు అంజయ్య, వెంకటస్వామి, జంగ సురేశ్, జంగయ్య, నర్సింగ్ రావు, వెంకటేశ్, రహిమతుల్లా పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించిన ఘనత పీఆర్‌టీయుదే

మోటకొండూర్: ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించిన ఘనత పీఆర్‌టీయుదేనని పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్షులు గడసంతల మధుసుధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కుర్మ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన పీఆర్‌టీయు మండల సర్వ సభ్య సమావేశానికి అద్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలిమినేటి రవీందర్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

రాజాపేట: రాజాపేట మండలం బసంతాపూర్ గ్రామంలో నమోదైన ఎస్సీ అట్రాసిటీ కేసుపై మంగళవారం రాచకొండ కమిషనరేట్ ఏసీపీ మోహన్ రెడ్డి విచారణ నిర్వహించారు. బసంతాపూర్ గ్రామంలో మెండు సత్తిరెడ్డి, భాస్కర్ రెడ్డి బావి వద్దకు రోడ్డు వేస్తుండగా అదే గ్రామానికి చెందిన మెండు అంజిరెడ్డి, మెండు చంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివకుమార్ రెడ్డిలు కూలీ పని కోసం వచ్చిన నెమిల గ్రామానికి చెందిన భానుపాటి నరేశ్ ను కులం పేరుతో దూషించి దాడి చేశారని రాజాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసు నమోదు కావడంతో ఏసీపీ మోహన్ రెడ్డి విచారణ నిర్వహించి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఆయన వెంట యాదగిరిగుట్ట సీఐ ఆంజనేయులు, రాజాపేట ఎస్ఐ బీసన్న ఉన్నారు.

బలవంతపు భూ సర్వే వద్దు

తుర్కపల్లి: గంధమల్ల రిజర్వాయర్ కోసం రైతుల నుంచి బలవంతంగా భూ సేకరణ చేయొద్దని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలను మెప్పించి భూములు తీసు కోవాలే తప్పు గుట్టుచప్పుడుకాకుండా తీసుకోవాలని చూస్తే రైతుల పక్షాన ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

మురికికాల్వ పనులకు శంకుస్థాపన



మురికి కాల్వ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి మాల బావి వరకు నిర్మించనున్న మురికి కాల్వ నిర్మాణం కోసం సర్పంచ్ బీసు చందర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు రూ.3 లక్షలతో మురికి కాల్వ నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జె.శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు పంజాల పద్మ, మజ్జిగ బీరయ్య, చెరుకు శ్రీనివాస్, పాశం అనంతరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు వై.ఇంద్రారెడ్డి, కె.భిక్షపతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జె.నగేష్, బీజేపీ నియోజకవర్గ నాయకులు జి.కాశీనాథ్, దేవాలయ కమిటీ చైర్మన్ డి.భాస్కర్, రాజు, సోమయ్య, బీరయ్య పాల్గొన్నారు.

పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కృష్ణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మంగళవారం సాగుబాయి మైసమ్మ బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. పెయింటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా మందుల కృష్ణ, గౌరవాధ్యక్షుడిగా తవిటి నర్సింహ, ఉపాధ్యక్షునిగా ఎండి.షానూర్, ప్రధానకార్యదర్శిగా గవ్వల మల్లేశం, కోశాధికారిగా ఎస్‌డి.షాన్‌పాషా, సభ్యులుగా జె.సత్యనారాయణ, పి.వెంకన్న, బి.శ్రీశైలం, మహిపాల్, నరేష్, నవీన్, మత్స్యగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులకు ముర్రిపాలు పట్టాలని తద్వారా స్త్రీలలో రక్తస్రావం, క్యాన్సర్, ఆస్తియో, ఫోరోసిస్ వంటి జబ్బులు రాకుండా కాపాడవచ్చన్నారు. ఈ వారోత్సవాలు ఈ నెల 8 వరకు తేదీ వరకు ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అనంతరం పలువురు బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు టెండర్లు వేసే చట్టాన్ని తేవాలి

మోటకొండూర్: రాష్ట్రంలో కులవృత్తిపై జీవనం సాగిస్తున్న గౌడ కులస్తులను ప్రభుత్వమే పోత్సహించాలని జై గౌడ్ ఉద్యమ యువజన మండల అధ్యక్షులు వంగాల మహేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మద్యం దుకాణాలకు గౌడ కులస్తులే టెండర్లు వేసేలా చట్టాలను తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పంతంగి ఉదయ్, శ్రీకాంత్, నరేశ్, శేఖర్, రాజు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

బొమ్మలరామారం: నాయి బ్రాహ్మణులకు రాజకీయ ప్రాదాన్యం కల్పించాలని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు.

మంగళవారం మండలంలోని చీకటిమామిడి గ్రామ సమీపంలో నాయిబ్రాహ్మణ మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నామని నాయి బ్రా హ్మణులు అన్ని రంగాల్లో రానించే విధంగా ప్రభుత్వం కృసి చేయాలని నాయి బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు అందించాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మాంచాలని, పుణ్యక్షేత్రాల వద్ద నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మోహన్‌రావు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శనతో నిరసనలు

యాదాద్రి టౌన్: మండల పరిధిలోని పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజీవ్స్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్షలు మంగళవారం 15వ రోజుకు చేరుకున్నాయి. యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనలతో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడారు. 20, 25 సంవత్సరాలు విధులు నిర్వహించి చనిపోయిన కాంర్మికుల కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ14, సొరకాయ6, టమాట84, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)66 మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ20, బెండ24, దొండ12, పొట్లకాయ30, చామగడ్డ24, బీర24, కాకర24, ఆలుగడ్డ18, వంకాయ20, బీట్‌రూట్24, గోకర26, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-12, ఎర్రవి-12.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - గౌతమ్‌నంద

మేరు కులస్థులను ఆదుకోవాలి

భువనగిరి రూరల్: అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన మేరు కులస్థులను ఆదుకోవాలని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌ను కోరారు. మంగళవారం భువనగిరి పట్టణ మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ మాట్లాడుతూ కుట్టుమిషన్లు సబ్సిడీ రుణాలు అందచేసి మేరు కులస్థుల ఆర్థిక పరిపుష్టికి కృషి చేయాలని ఆయనను కోరినట్టు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మేరు సంఘం పట్టణ నాయకులు కొత్త ఆంజనేయులు,మొలుగూరి వేణు, ఎం గౌరిశంకర్, మేడిగ శ్రీను,కొత్త గణేశ్, రేణుకుంటల విఠల్, కాటారం భాస్కర్ , రాచర్ల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

షాదీఖానాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే పైళ్ల

భువనగిరి టౌన్: జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎఎంఆర్ ముస్లిం షాదీఖానాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన షాదీఖానాను సందర్శించారు. శిథిలావస్థకు చేరిన షాదీఖానాను పరిశీలించిన ఆయన పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాధనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని మార్చాలి

భువనగిరి టౌన్: భువనగిరి ఆర్అండ్‌బి రహదారి బంగ్లా అవరణలో నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని ఇతర ప్రాంతానికి మార్చాలని యువతెంలగాణ రాష్ట్ర అధ్యక్షులు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

బీబీనగర్: బీబీనగర్ మండలం నెమురగొముల గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆముదాల భిక్షపతి మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు భిక్షపతి తాటి చెట్టు ఎక్కి దిగే క్రమంలో మోకుతో జారుతూ కింద పడిపోయాడు. దీంతో నడుము భాగంలో తీవ్ర గాయాలు కాగా కాలు విరిగింది. ఈ మేరకు ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

పేకాట స్థావరాలపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

బీబీనగర్: బీబీనగర్ మండలం పడమటిసోమారం గ్రామంలోని శ్రీలింగబసవేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో పేకాట స్థావరాలపై రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడులు చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.22,850నగదు, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్సీ

బీబీనగర్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రేపు గణేష్ ఉత్సవ సమితి సమావేశం

భువనగిరి టౌన్: భువనగిరి గణేష్ ఉత్సవ సమితీ సమావేశం బుధవారం బస్టాండ్ సమీపంలోని గణపతి ఆలయంలో ఏర్పాటు చేసినట్లు సమితి అధ్యక్షుడు వంగేటి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులందరూ హాజరుకావాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై చర్చించనున్నట్లు తెలిపారు.

పర్వతారోహకురాలు శ్రీ విద్యకు సత్కారం

భువనగిరి టౌన్: రష్యాలోని ఎలబర్సు శిఖరాన్ని అధిరోహించిన ఆలేరు సంక్షేమ ఆశ్రమ కళాశాల విద్యార్థిని శ్రీ విద్యను మంగళవా రం భువనగిరిలో ఘనంగా సత్కరించారు. పి కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు చందా మహేందర్‌గుప్త, పట్నం రోజా శ్రీనివాస్ మాయ దశరథ, వెల్దుర్తి రఘునాథ్, ఆర్‌సివో శక్రునాయక్, డిసివో లక్ష్మీనారాయణ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రావుల రాజు, ఉడుత రమేశ్ పాల్గొన్నారు.

సీపీఎం నేతలకు నివాళులు

భువనగిరి టౌన్: సీపీఎం నేతలు హరికిషన్ సింగ్ సుర్జిత్, కాచం కృష్ణమూర్తి వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం భువనగిరిలో ఘన నివాళులు అర్పించారు. పార్టీకి, ప్రజలకు ఆ ఇద్దరు నేతలు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కొండమడుగు నర్సింహ్మా, మాటూరి బాల్‌రాజ్‌గౌడ్, గద్దె నర్సింహ్మా, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బట్టు పల్లి అనురాధ, దాసరి పాండు, మాయ కృష్ణ, డి.నర్సింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

భువనగిరి టౌన్: ట్రాఫిక్ నియంత్రణ పేరిట 12పాయింట్ల విధానాన్ని అమలు చేయడాన్ని నిరసిస్తు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. నూతన విధానంతో ఆటో డ్రైవర్లకు తీరని నష్టం జరుగుతుందని సీఐటీయు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. కార్యక్రమంలో ఆటో డైవర్ల యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు రవి, చింతల వెంకటేశం, కె.ప్రతాప్, యాదగిరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ప్రొటోకాల్'పై సభ్యుల మండిపాటు

● మండల సభలో ప్రజాప్రతినిధుల నిలదీత


సభ్యులకు సమాధానం చెబుతున్న ఎంపీపీ ప్రవీణ

బీబీనగర్: ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ఇతర సమావేశాల్లో పొట్రోకాల్ పాటించడం లేదంటూ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు మండిపడ్డారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం హాల్‌లో ఎంపీపీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్అండ్‌బీ ఏఈ తమ శాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సభకు వివరిస్తుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లతో పాటు అధికార పార్టీకి చెందిన సభ్యులు కూడా ఏఈ ప్రసంగానికి అడ్డుతగిలి ప్రభుత్వ అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులైన తమను అవమానపరుస్తున్నారని సభను అడ్డుకున్నారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్, ఆర్అండ్ శాఖ అధి కారులు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో తమను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వైస్ ఎంపీపీని ప్రొటోకాల్‌కు విరుద్ధంగా మండల సర్వసభ్య సమావేశాలలో వేదికపై కూర్చోబెట్టడంపై తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏ ప్రకారంగా కూర్చోపెడుతున్నారో సభకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఎంపీపీని ఎంపీడీవోను నిలదీశారు. సభ్యులకు మద్దతుగా జడ్పీటీసీ సందిగారి బస్వయ్య కూడా ప్రొటోకాల్ విస్మరించడంపై అధికారుల తీరును ఎండగట్టారు. ఎంపీపీ కల్పించుకుని వైస్ ఎంపీపీ పదవికి గౌరవం ఇచ్చి మాత్రమే వేదికపై కూర్చోబెడుతున్నామని నా సూచన మేరకు మాత్రమే అధికారులు అనుసరిస్తున్నారని వివరించారు. అయినప్పటికి సంతృప్తి చెందని సభ్యులు ఎంపీపీ సూచన మేరకే వైస్ ఎంపీపీని వేదికపై కూర్చోబెడుతున్నామని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని సభ్యులు ఎంపీడీవోను నిలదీశారు. దీంతో వైస్ ఎంపీపీ లింగయ్య గౌడ్ కల్పించుకుని మూడేళ్లుగా తన పదవికి గౌరవమిస్తూ వేదికపైకి పిలిస్తేనే వచ్చి కూర్చుంటున్నానని ఇనాళ్ల లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వ్యక్తం చేస్తూ సభలో అవమానపరచడం సరికాదన్నారు. కొండమడుగు సర్పంచ్ ఇస్తారి తాను సర్పంచ్ అయినప్పటికి అధికారులు తనకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఉప సర్పంచ్‌కు ఎక్కువగా ఇస్తున్నారని సభలో మండిపడ్డారు. అధికారులు పద్ధతులు మార్చుకోవాలని కోరారు. అధికార పక్ష ఎంపీటీసీ, సర్పంచ్‌లు కల్పించుకుని వివాదానికి పోకుండా తర్వాత జరుగబోయే సమావేశంలో వైస్ ఎంపీపీని వేదికపై కూర్చోబెట్టాలా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ముందుగానే ఒక నిర్ణయం తీసుకుందామని సభకు సూచించారు. అయినప్పటికీ కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ, ఎంపీడీవో నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. ప్రొటోకాల్ పాటించడం లేదంటూ తహసీల్దార్ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

గోరీలను కూల్చిన వారిని అరెస్ట్ చేయాలి


కూల్చిన గోరీలను పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్: భువనగిరి మండలం నందనం గ్రామంలో దళితుల గోరీలను కూల్చివేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్మశానవాటికలో ధ్వంసంమైన గోరీలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ, భట్టు రాంచంద్రయ్య, మాటూరి బాలరాజుగౌడ్, సురిపంగ శివలింగం, వేముల మహేందర్, సిరిపంగి స్వామి, దళితులు నర్సయ్య, పోచయ్య, బుచ్చయ్య, సాయిలు, ప్రసాద్, పెంటయ్య ఉన్నారు.

ఢిల్లీ ధర్నాకు బీసీలు తరలిరావాలి

భువనగిరి టౌన్: చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 6,7,8,9 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ఆంధోళనకు బీసీలందరూ తరలిరావాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహ్మాస్వామి అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

సీసీకెమెరాల ఏర్పాటుకు ఆర్ఎంపీ డాక్టర్ల విరాళం

భువనగిరి రూరల్: భువనగిరి మండలంలో సీసీకెమెరాల ఏర్పాటుకు ఆర్ఎంపీ పట్టణ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ. లక్ష విరాళాన్ని రూరల్ ఎస్ఐ పి రాజశేఖర్ కు అందచేశారు. కార్యక్రమంలో భువనగిరి రూరల్ సేఫ్ సెక్యూరిటీ సొసైటీ అధ్యక్షుడు అబ్బగాని వెంకట్ గౌడ్, ఆర్ఎంపీ వైద్యులు సత్తిరెడ్డి, బాలయ్య, రాజు, సుధాకర్, రాంచందర్, సంధ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

బోనాలు తిరగడం కోసం స్థలం ఇవ్వాలి

భువనగిరి రూరల్: భువనగిరి మండలం రాయిగిరి గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయం సమీపంలో అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్న కంచెను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాజీ సర్పంచ్ ఎనబోయిన ఆంజనేయులు, ఉప సర్పంచ్ సార నర్సింహగౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు మల్లెబోయిన శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల పండుగ రోజున ఆలయాల చుట్టూ తిరిగేందుకు స్థలం ఉండనందున కొంత స్థలాన్ని వదిలివేయాలని వారు కోరారు. సమావేశంలో వి కొమురయ్య, ఎ పాండు, అయిలయ్య, వీరయ్య ఉన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

భువనగిరి టౌన్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మోగిలి పెంటారెడ్డి, ఏదునూరి మల్లేశం పాల్గొన్నారు.

'2019లో తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం'


సమావేశంలో మాట్లాడుతున్న ప్రమోద్‌కుమార్

భువనగిరి రూరల్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఇంచార్జులుగా ఆర్‌సి కుంతియా, సతీష్ జర్కోల్ నియామకం కావడం పట్ల 2019లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ నర్సింహ్మాచారి, మజహర్, దర్గాయి హరిప్రసాద్, అతిక్, స్టాన్లి, నరేశ్, సాల్వేర్ ఉపేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీసీ యువజన సంఘం దీక్షలు

భువనగిరి టౌన్: బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ బీసీ యువజన, విద్యార్థి సంఘం చేపట్టిన రీలే దీక్షలు భువనగిరిలో కొనసాగుతున్నాయి. మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 1-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ జూలై30 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ14, సొరకాయ8, టమాట 48, చిక్కుడు40, క్యాప్సికం 36, గోకరకాయ32, మిర్చి (లావు)65, మిర్చి (సన్న)46, క్యారెట్ 50, క్యాబేజీ10, బిన్నీస్40 , బెండకాయ30, దొండకాయ24, పొట్లకాయ20, చామగడ్డ 28, కాకరకాయ30, బీరకాయ26, ఆలుగడ్డ 14, ఉల్లిగడ్డ 14, కీర16, ఉల్లిపొరక 14, వంకాయ 22

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- వాసుకి
వసుంధర- ఫిదా
భద్రాద్రి - నిను కోరి
కేజేఆర్- గౌతమ్‌నంద

ఆటో కార్మికుల బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా దుకాణాల బంద్...
- సంఘీభావం తెలిపిన అఖిలపక్షం...
- పట్టణంలో భారీ ర్యాలీ..నిరసనదీక్ష....
- పోలీసుల భారీ బందోబస్తు....

యాదాద్రి టౌన్: కొండపైకి ఆర్టీసి బస్సులను నిలిపివేయాలని కోరుతూ ఆటో కార్మికులు చేపట్టిన ఆందోళనలు రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఆటో డ్రైవర్లపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని, కొండపైకి ఆర్టీసి బస్సులను రద్దు చేయాలనే డిమాండ్లతో అఖిలపక్ష పార్టీల నాయకుల, అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది. ధర్నాలు, నిరసన సభలు, కలక్టరేట్ వరకు పాదయాత్ర వంటి కార్యక్రమాలకు టీడీపీ, కాంగ్రెస్, బీజేపి, సీపీఐ పాటు అఖిలపక్షాలు ఇప్పటికే సంఘీభావం తెలిపిన సంగతి విధితమే... కాగా ఆటో కొండపైకి ఆర్టీసి బస్సులను రద్దు చేయాలని కోరుతూ ఆటో కార్మికులు మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. కొండకింద వర్తకసంఘం తమతమ దుకాణాలను మూసివేసి ఆటో కార్మికుల బంద్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి నిరసన దీక్షలో పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయడంతో పట్టణంలో కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించింది. కాగా ఆటో కార్మికులు ఒక్కసారిగా ఆటోల బంద్‌కు పిలుపునిచ్చి కొండకింద బస్టాండ్ ముందున్న పాత జడ్పీ హైస్కూల్‌లో ఆటోలను నిలిపివేయడంతో కొండపైన ఆటోలు నిలిపే ప్రదేశం బోసిపోయింది. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు ఆటో కార్మికుల సమస్యలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలకు జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు పెంపొందినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఒకవైపు యాదాద్రి అభివృద్ధి జరుగుతున్న తరుణంలో ఆటో కార్మికులకు అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సీఎం కేసీఆర్ ఆటో కార్మికులకు అన్యాయం జరగదని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళణలు కొనసాగుతాయని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో బిక్షటన చేస్తామని, గురువారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు. ఈ నిరసన దీక్షలలో టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీజేపీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ దొంతిరి శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య, తెలంగాణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కల్లూరి రామచంద్రారెడ్డి, నాయకులు పల్లెపాటి బాలయ్య, గుండ్లపల్లి భరత్‌గౌడ్, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, వర్తక సంఘం అధ్యక్షుడు మిట్ట రాంశంకర్‌గౌడ్, నాయకులు కలకుంట్ల బాలనర్సయ్యగౌడ్, ఆకుల రాజేష్, రచ్చ శ్రీనివాస్, లెంకలపల్లి శ్రీనివాస్, శ్యామ్, రవి, ఆటో జేఏసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. అఖిలపక్షం, వర్తకసంఘం ఆధ్వర్యంలో ఆటోకార్మికులు వైకుంఠద్వారం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఆటో కార్మికులు ఆటోల బంద్‌కు పిలుపునివ్వడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



ఆటో కార్మికుల ర్యాలీలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు : బండ్రు శోభారాణి

కొండపైకి ఆటోలను నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటో కార్మికుల జీవనోపాధిపై దెబ్బ కొట్టి వారి పొట్టలు కొట్టరాదు. జీవనోపాదికి అడ్డు తగలడం అమానుషం. ఆర్టీసి బస్సులను తక్షణమేనిలిపివేయాలి. లాఠీచార్జీలతో ఆందోణలు ఆగవు. ప్రభుత్వం దిగోచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి : గోద శ్రీరాములు

కొండపైకి నడుపుతున్న బస్సులను తక్షణమే నిలిపివేయాలి. దేవస్థాన ఈవో, ఆర్టీసీ డీఎంలు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలి. సుమారు 600 కుటుంబాలు జీవనోపాదిని కోల్పోతున్నాయి. లాఠీచార్జికి నిరసనగా బంద్ చేపట్టాం. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

బస్సులను నిలిపివేయాలి : బీర్ల అయిలయ్య

ఆర్టీసి కొండపైకి నడుపుతున్న బస్సులను నిలిపివేయాలి. ఆటోకార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దిగిరావాలి. కార్మికులకు అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. కార్మికుల ప్రభుత్వంగా చెప్పుకోవడం సబబుకాదు. ఆటో కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.

యూనివర్సిటీల్లో దేశ వ్యతిరేక శక్తుల పాగా

- ఎమ్మెల్సీ ఎన్ రామచందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న రామచందర్‌రావు

భువనగిరి టౌన్: భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన యూనివర్సిటీల్లో దేశ వ్యతిరేక శక్తులు పాగా వేయడం, విద్యా సంస్థల్లో డ్రగ్ మాఫీయా కార్యకలాపాలు కొనసాగడం ఆంధోళనకరమని ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్)ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో జరిగిన గురు పూజోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశ, సమాజ హితాన్ని ద్వేషిస్తున్న శక్తులే విద్యార్థులలో అలజడిని రేకెత్తిస్తున్నాయని అన్నారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను భోదించడం ఉపాధ్యాయులు భాద్యతగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో టీపీయుఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.హన్మంతరావు, టీఎన్‌జీయు రాష్ట్ర సహ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, టీపీయూఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జి.జ్యోతి, ఎంఈవో పి.విజయరావు. టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు బందారపు లింగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి పాశం కృష్ణమూర్తి యాదయ్య, మహేశ్ బాబు, పురుషోత్తంరెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రామకృష్ణరెడ్డి, తోట నిర్మల పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే ఉపేక్షించేదిలేదు

- ప్రైవేట్ విద్యాసంస్థల సమావేశంలో జేసీ రవినాయక్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి: ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని జాయింట్ కలెక్టర్ జి.రవి నాయక్ హెచ్చరించారు. మంగళవారం జిల్లాలోని ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. విద్యా సంస్థలు ఫీజుల విషయంలో ఏకీకృత విధానం అమలు చేయాలని సూచించారు. విద్యను వ్యాపార వస్తువుగా చూడకుండా సామాజిక దృక్పథంతో చూసి, విద్యార్థులకు శ్రద్ధగా నాణ్యమైన విద్యాభోదన అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రవేశాలు కల్పించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తమ పద్దతిని వెంటనే మార్చుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు తాము వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలన్నారు. 6 నుంచి 10 తరగతులకు ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలనే వినియోగించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రవినాయక్

చెరువుల్లో చేప పిల్లలను వదలడానికి సన్నద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ అనితా రామచంద్రన్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి: జిల్లాలోని చెరువుల్లో చేప పిల్లలను వదలడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాలోని చెరువుల్లో చేపపిల్లల పెంపకంపై అధికారులతో చర్చించారు. మత్సకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు చేప పిల్లలను చెరువుల్లో వదలాడినికి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో 1.96 లక్షల చేప పిల్లలను ఐబీ, పీఆర్ శాఖలకు చెందిన చెరువుల్లో వదిలిపెట్టడం లక్ష్యమన్నారు. జిల్లాలోని 1093 చెరువుల్లో దాదాపు 400 చెరువుల్లో 60శాతం నుంచి 25శాతం వరకు నీటి నిలువలు ఉన్నాయని, చేపపిల్లలు పెంచడానికి అనువుగా ఉన్న చెరువులను ఐబీ అధికారులు గుర్తించి ధ్రువీకరించాలని ఆదేశించారు. సొసైటీలు లేని 956 చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదిలే బాధ్యతను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తీసుకోవాలన్నారు. చెరువుల్లో చేప పిల్లలు వదిలే కార్యక్రమంపై మత్సకారుల సొసైటీలకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కమిటీ తుది నిర్ణయం మేరకే చేపపిల్లల సరఫరా జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రవినాయక్, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో వెంకట్రావ్, మత్స్యశాఖ అధికారి సుకీర్తి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట



విద్య మన నీడ లాంటిది. దాన్ని మననుంచి ఎవరూ వేరు చేయలేరు.

- షేక్స్పియర్

5న 1969 తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

భువనగిరి టౌన్: ఈ నెల 5న భువనగిరిలో 1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జరిగే సమావేశానికి ఉద్యమకారులందరూ తరలిరావాలని కోరారు. నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉద్యమకారులు కల్లెం లక్ష్మారెడ్డి, మేడి రాంనర్సయ్య, తాడూరి కిష్టయ్య, ఏ రామ్మోహన్, కొల్తూరి గోపాల్, జడల ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టాలి

భువనగిరి రూరల్: హరితహారాన్ని ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గ్యాస్ ఏజెన్సీల ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి మండలం బొమ్మాయిపల్లిలోని శివచంద్ర గ్యాస్ గోదాం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.రవినాయక్ , గ్యాస్ ఏజెన్సీడీలర్లు శ్రీనివాస్, జె.శివకుమార్‌రెడ్డి, ఎస్.అశోక్, జి.శ్రీధర్‌రెడ్డి, సంజీవకుమార్, రమే శ్, రంజీత్ కుమార్, చంద్రభాను, మల్లారెడ్డి ఉన్నారు.

భువనగిరి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎన్ఎం అహ్మాద్

భువనగిరి రూరల్: భువనగిరి ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ సయ్యద్ మక్బూల్ అహ్మద్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన గోపాల కిషన్ రావు ఉద్యోగ విరమణ పొందడంతో సయ్యద్ మక్బూల్‌కు జిల్లా పరిషత్ సీఈవో ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు. కాగా మూడు నాలుగు రోజుల్లో పోచంపల్లి ఎంపీడీవో నరేందర్ రెడ్డిని భువనగిరి రెగ్యులర్ ఎంపీడీవోగా నియమించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఓటర్ల జాబితా నవీకరణ

- పైలట్ ప్రాజెక్టుగా నల్లగొండ అసెంబ్లీ
- మూడు కిలోమీటర్ల పరిధిలో పోలింగ్ బూత్
- కుటుంబం ఓట్లన్నీ ఒకే చోట
- అక్షరదోషాలు, ఫొటోల మార్పు, కొత్త ఓటర్ల నమోదు ఇక ఇంటి వద్దే

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా ఓటర్ల జాబితాను మరింత సులువుగా, కొత్తగా ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్ నూతన విధానాన్ని తీసుకొస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 36 నియోజకవర్గాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోగా, ఉమ్మడి జిల్లాల్లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎంచుకుంది. ఓ చోట ఎదురెదురుగా పోలింగ్ బూత్‌లు ఉంటే, మరోచోట కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన పరిస్థితి. భర్త ఓటు ఓ బూత్ పరిధిలో ఉంటే భార్యా పిల్లల ఓట్లు ఎక్కడెక్కడో ఉంటాయి. ఓటరు కార్డుపై ఉన్న ఫొటో తనదో? మరెవరిదో? అన్న అనుమానం. అక్షర దోషాలు సరేసరి. దీంతో పలు చోట్ల ఇబ్బందులు ఎదురవుతుండగా, వాటన్నింటికీ పైలట్ ప్రాజెక్టులో బ్రేక్ వేయనున్నారు. ఇదంతా ఓ ఎత్తయితే కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఇకపై 6-ఏ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే ఓటు నమోదు, దేశంలో ఏ ప్రాంతంలో ఓటు ఉన్నా, ఎక్కడికీ వెళ్లకుండా ఇతర నియోజకవర్గానికి మార్చుకునే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉంది.

నల్లగొండలో ఇంటింటి సర్వే

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న యోచనతో కేంద్ర ఎన్నికల సంఘం ఐఆర్ఇఆర్(ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్ట్రోల్ రోల్స్) పేరిట నూతన కార్యాక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలో మున్సిపల్ నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకొని 36 నియోజకవర్గాలను ఎంపిక చేసింది. అందులో ఉమ్మడి జిల్లా నుంచి నల్లగొండ అసెంబ్లీని ఖరారు చేశారు. నియోజకవర్గంలో 258 పోలింగ్ బూత్‌లు ఉండగా, బూత్ లెవల్ అధికారిని నియమించి వారికి ఒక సహాయకుడిని ఇచ్చారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ లోడ్ చేసిన ట్యాబ్‌లతో సిబ్బంది ఇంటింటి సర్వే ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల పరిధిలోనే పోలింగ్ బూత్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుండటంతో కొన్ని బూత్‌లు తొలగించగా, మరికొన్ని కొత్తగా ఏర్పాటు చేయాల్సి వచ్చింది. గతంలో 258 బూత్‌లు ఉండగా, అందులో 14 ప్రాంతాల్లో అవసరం లేదని తేల్చారు. కొత్తగా మూడు ప్రాంతాల్లో బూత్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 248 బూత్‌లు సరిపోతాయని నిర్ధారించారు. ఇక సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పేరు, ఇంటి నెంబరు, సెల్ నెంబరు, ఫొటో తదితర వివరాలన్నీ సరి చూస్తున్నారు. అందులో ఎలాంటి మార్పులు చేయాలన్న క్షణాల్లో ట్యాబ్‌లో చేసేస్తున్నారు. సర్వే బృందం వచ్చినప్పుడు ఓటరు గుర్తింపు కార్డు చూపితే పని మరింత సులభతరం అవుతోంది. కొత్తగా ఓటు నమోదు సైతం వెనువెంటనే చేసేస్తున్నారు. గతంలో 18 ఏళ్ల నిండిన వారికి ఓటు హక్కు ఇవ్వాలంటే



ట్యాబ్ ద్వారా ఓటర్ల సవరణ చేస్తున్న సిబ్బంది

ఫామ్-6ఏ నింపి అధికారుల ధ్రువీకరణ తీసుకోవాల్సి వచ్చేది. కాగా, నూతన సర్వేలో భాగంగా అడిగిన వివరాలు సమర్పిస్తే అక్కడికి అక్కడే కొత్త ఓటరును నమోదు చేస్తున్నారు. దేశంలో ఎక్కడ ఓటు ఉన్నా ఎలాంటి దరఖాస్తు, వివరణ లేకుండా ఓటరు కోరితే నల్లగొండకు బదలాయిస్తున్నారు. ఆగస్టు 28 నాటికి ఓటర్ల ముసాయిదా ప్రకటించాలన్న లక్ష్యంగా ఎన్నికల సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ సర్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే పూర్తయింది. అక్కడ క్షేత్రస్థాయిలో తలెత్తిన ఇబ్బందులను సవరించి రాష్ట్రంలో నవీకరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే సమీప భవిష్యత్తులో జిల్లా అంతటా దీన్ని అమలు చేయనున్నారు.



పైలాన్ ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

పరిహారం కోసం
భూ నిర్వాసితుల ధర్నా

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్నగూడ (చర్లగూడెం) రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో పైలాన్ వద్ద మంగళవారం మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు జడ్పీటీసీ మేతరి యాదయ్య, ఎంపీపీ అనంతరాజుగౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం బాధిత నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం ఇవ్వకుండా రిజర్వాయర్ పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. చర్లగూడెం రిజర్వాయర్ కింద నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకెపల్లి, వెంకెపల్లి తండా పూర్తిగా ముంపునకు గురవుతున్నాయన్నారు. భూములు కోల్పోతున్న బాధిత రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం ఎకరాకు రూ.12 లక్షల పరిహారం ఇవ్వాలని, ఆర్అండ్ఆర్ కింద పునరావాసం కల్పించి ప్రతి ఇంటికీ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శివన్నగూడ పైలాన్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మంగళవారం రిజర్వాయర్ పనులను చేపట్టకుండా అడ్డుకున్నారు. కార్యక్రమంలో రైతులు బండి హనుమంతు, రావుల రాములు, కొండయ్య, యాదగిరిరెడ్డి, భిక్షం, మల్లయ్య, లింగం, యాదగిరి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్

నల్లగొండ: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తూ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడవిదేవులపల్లికి చెందిన టి.రవి, డిండి మండలం గోనబోయినపల్లికి చెందిన కె.రామస్వామి హరితహారం మొక్కలను నాటించకుండా ఎక్కడపడితే అక్కడ పడవేయడంతో వారిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా నిడమనూరు మండలం వేంపాడుకు చెందిన ఎన్.రమణ ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం చేసినందుకు విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్‌డీవో పీడీ అంజయ్య తెలిపారు.

వచ్చేదెంతో.. పోయేదెంతో!

- వ్యాట్, జీఎస్టీ వ్యత్యాసాలపై వాణిజ్యపన్నుల శాఖ మల్లగుల్లాలు
- 20 తరువాతే పన్ను రాబడిపై స్పష్టత
- మూడు జిల్లాల్లో తీవ్ర కసరత్తు
- గతం మాదిరిగా వచ్చేది కష్టమే
- ముమ్మరంగా చైతన్య సదస్సులు

(నల్లగొండ)

వ్యాట్ విధానంతో వాణిజ్య పన్నుల శాఖకు ఇప్పటి వరకు ఏటా వచ్చే ట్యాక్స్‌తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలం వెళ్లదీస్తూ వచ్చింది. అయితే జీఎస్టీ(వస్తు సేవల పన్ను) విధానంతో భవిష్యత్‌లో పన్ను రూపేణా వచ్చేదెంత... పోయేదెంతో తేలక ఆ శాఖ మల్లగుల్లాలు పడుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానంతో ఆ శాఖ వ్యాపార వర్గాలను మళ్లీ కదిలించాల్సి వచ్చింది. ఏడున్నర లక్షల టర్నోవర్ ఉన్న వ్యాపారులను వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మార్చారు. జీఎస్టీ విధానంతో రూ.20 లక్షల టర్నోవర్ ఉన్న వారు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే జూలై 1 నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ప్రక్రియ బాలారిష్టాలు ఎదుర్కొంటూ వస్తోంది. వ్యాట్‌కు, జీరో దందాలకు అలవాటు పడిన వ్యాపారులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీంతో జీఎస్టీకి జై కొడదామా, జీరో దందాకు మార్గాలు వెతుకుదామా అన్న మీమాంసలో వ్యాపారులుండగా, వీరందరినీ దారిలోకి తెచ్చి జీఎస్టీకి మరల్చడం వాణిజ్య పన్నుల శాఖకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలోనే మరో రెండు నెలల పాటు చైతన్య సదస్సులు నిర్వహించుకునేందుకు ఆ నిర్ణయించింది.

జీఎస్టీతో 40 శాతం కోల్పోయినట్లే...

కేంద్ర ప్రభుత్వం కొన్ని వర్గాలకు తీపి, మరికొన్ని వర్గాల వ్యాపారులకు చేదును పంచింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యాపారాలు, ఇతర ఆటోమొబైల్ రంగాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు కొంత అటూ ఇటుగా మారాయి. వ్యాట్ ఉన్నప్పుడు ఒకలా పన్ను, జీఎస్టీతో మరోలా పన్ను ఉండటంతో ఈ పరిస్థితి తలెత్తింది. జీఎస్టీకి ముందు వాణిజ్య పన్నుల శాఖకు ఉమ్మడి జిల్లాల నుంచి ఏటా రూ.375 కోట్లు వ్యాట్ రూపేణా వచ్చేది. ప్యాడీ, పప్పు దినుసులపై కేంద్రం జీఎస్టీలో సానుభూతి చూపించడంతో 30 శాతం వరకు ట్యాక్సును వాణిజ్య పన్నుల శాఖ కోల్పోనుంది. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లో కార్లు, వాహనాలు కొనుగోలు చేసి జిల్లాలో విక్రయించినప్పుడు పన్ను వచ్చేది. కానీ, ప్రస్తుతం ఒకే దేశం ఒకే పన్ను విధానంతో




కారు తయారైనా రాష్ట్రానికే పన్ను చెందనుంది. దీంతో రాష్ట్ర పన్నుల శాఖ నష్టపోనుంది. ఇప్పటి వరకు రూ.375కోట్లు పన్నుల రూపేణా పొందిన ఆ శాఖ అదనంగా మరో 15 శాతం వృద్ధి సాధించేంది. అయితే జీఎస్టీతో ఇకపై 45 శాతం ట్యాక్స్‌ను కోల్పోనుంది. అంటే రూ.225 కోట్లు మాత్రమే పన్నుల రూపేణా రానున్నట్టు అంచనా.

ఈ నెల 20 తరువాతే స్పష్టత


జీఎస్టీ అమలులోకి వచ్చాక వాణిజ్య పన్నుల శాఖ ఆదాయ లెక్కల్లో నిమగ్నమైంది. వ్యాట్‌లో ఉన్న నూటికి 95 శాతం వ్యాపారులను జీఎస్టీలోకి మార్పించారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 4,344 మంది, సూర్యాపేట జిల్లాలో 3,042 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1299 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. కొత్తగా మరో 1100 మంది జీఎస్టీలోకి వచ్చినట్లు వాణిజ్య పన్నుల శాఖాధికారులు తెలిపారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న వారికి మూడు రోజుల్లో అప్రూవల్ లభిస్తోంది. అయితే వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మారినప్పటికీ వ్యాపారులు వెనువెంటనే ట్యాక్స్ చెల్లిస్తారంటే నమ్మశక్యంగా లేదు. ప్రస్తుతం పాత నిల్వలే మార్కెట్‌లో చలామణి అవుతున్నాయి. మరో మూడు నెలల వరకు సరిపడా పాత స్టాక్ ఉన్నట్లు సమాచారం. జీఎస్టీ లేబుల్ ఉన్న వస్తువులు మార్కెట్‌లోకి వస్తే వస్తు సేవ పన్నుపై మరింత స్పష్టత రానుంది. అయితే వాణిజ్య పన్నుల శాఖ జూలై 1 నుంచే ఈ విధానంపై పరిశీలన నిర్వహిస్తుండగా, ఈ నెల 20న జీఎస్టీపై స్పష్టత రానుంది. ఎంతమంది వ్యాపారులు వస్తు సేవల పన్ను చెల్లించేందుకు సిద్ధమయ్యారు... ఇప్పటి వరకు ఎంత మంది చెల్లించారనేది మూడు జిల్లాల అధికారులు లెక్క తేల్చనున్నారు. గతానికి, ప్రస్తుతానికి వస్తున్న తేడాలను పరిశీలించి ఆ తర్వాత వ్యాపారులను మరింత చైతన్య పర్చి జీఎస్టీ పరిధిలోకి తేనున్నారు. ఒక వేళ వ్యాపారులు జీఎస్టీలోకి రాకుండా తప్పించుకుంటే స్ట్రీట్ సర్వే నిర్వహించి వారిపై కొరడా ఝుళిపించేందుకు వాణిజ్య పన్నుల శాఖాధికారులు సిద్ధమవుతున్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.70 (అడుగులు)
(116.41 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 777.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.

పాఠశాల విద్యకు డిటెన్షన్ !


- కసరత్తు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- 5, 8 తరగతులకు కామన్ పరీక్షలు..
- తప్పితే.. మళ్లీ అదే తరగతి

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

పాఠశాల స్థాయిలో సరైన విద్యా ప్రమాణాలు లేక.. కళాశాల స్థాయిలో విద్యార్థులు పోటీని తట్టుకోలేక పోతున్నారనే వివిధ రాష్ట్రాల నుంచి అభిప్రాయాల మేరకు 5, 8 తరగతులకు పదోతరగతి పరీక్షల తరహాలో బోర్డు పరీక్షలు నిర్వహించడానికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతున్నారు. ఈ బిల్లును విద్యా విషయక కేంద్ర సలహా మండలి(సీఏబీఈ) సమావేశంలో 24 రాష్ట్రాల డిమాండ్ మేరకు రూపొందించినట్టు కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ ఇటీవల రాజ్యసభలో ప్రకటించారు. ప్రస్తుతం గల విధానంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఎటువంటి బోర్డు పరీక్షలు లేనందున విద్యార్థుల విద్యా విషయక ప్రతిభను మదింపు చేయలేకపోతున్నారు. దీంతో పదోతరగతిలో నిర్వహిస్తున్న బోర్డు పరీక్షల్లో చాలా మంది విద్యార్థులు వెనకబడి పోతున్నారు. డిటెన్షన్ విధానం అమలు చేయడం ద్వారా విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి తరగతిలో విద్యార్థి విద్యా విషయాల్లో సరైన ప్రతిభతో పురోగతి సాధించినట్టయితే దేశంలో అత్యున్నతమైన విద్యా ప్రమాణాలతో ఆదర్శవంతమైన విద్య అందుబాటులోకి వస్తుందని అంటున్నారు.


ఆర్థిక భారం.. నిర్వహణ కష్టమే...

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న 5, 8 తరగతులకు బోర్డు పరీక్షల విధానం రాష్ట్ర ప్రభుత్వ ఆజమాయిషీలోని విద్యాశాఖకు ఆర్థిక భారంగా మారనుంది. ఆర్థిక వ్యయంతో పాటు పరీక్షల నిర్వహణకు కూడా సరైన యంత్రాంగం లేక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 685 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఈ విద్యాసంవత్సరం 52,142 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు అభ్యసిస్తున్నారు. 5వ తరగతిలో 4,477 మంది, 8వ తరగతిలో 6,316 మంది విద్యార్థులు ఉన్నారు. కొత్త విధానం ద్వారా వీరికి బోర్డు పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు తరగతుల్లో కనీసం 10 నుంచి 20 శాతం మంది విద్యార్థులు చదువుల్లో వెనకబడినవారే ఉంటారని అంచనా.. బోర్డు పరీక్షల్లో వీరు ఒక సబ్జెక్టు తప్పినా.. మళ్లీ అదే తరగతి చదవాల్సి ఉంటుంది. అయితే ఒకసారి పరీక్ష తప్పిన విద్యార్థి.. మళ్లీ అదే తరగతి చదవడానికి ఆసక్తి చూపక చదువుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులకు కూడా సరైన అవగాహన లేకపోవడంతో తమ పిల్లలకు చదువురాదని బడిమాన్పించి పనిలో పెట్టే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. డిటెన్షన్ విధానం ద్వారా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, పరీక్షా పత్రాల వాల్యుయేషన్, అందుకు ప్రత్యేక స్పాట్ కేంద్రాలు, ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇదంతా అంతంత మాత్రంగానే ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులపై అదనపు భారమే కాకుండా ప్రభుత్వానికి కూడా వ్యయ భారం కానుంది.



కొత్త విధానంతో 'అందరికీ విద్య'కు విఘాతం

దేశంలో సంపూర్ణ అక్షరాస్యతే సకల సమస్యలకు పరిష్కారమే కాకుండా.. దేశ ప్రగతికి దోహదపడుతుంది. ఈ మేరకు అక్షరాస్యత అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయి.. వయోజనులకు అక్షరాస్యతతో పాటు ప్రతి బడి ఈడు పిల్లలు నిర్బంధంగా చదువుకోవాల్సిందేనని విద్యాహక్కు చట్టాన్ని తీసుకువచ్చారు. పాఠశాలల్లో డ్రాపవుట్స్‌ను నివారించి.. విద్యను కొనసాగించడానికి విధానాలు రూపొందించారు. దానిలో భాగంగానే పాఠశాల తరగతులకు డిటెన్షన్‌ను అమలు చేయలేదు. ఒకటో తరగతిలో చేరిన విద్యార్థి నిరాటంకంగా పదో తరగతి వరకు చదవు కొనసాగించడానికి అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభుత్వం 5, 8 తరగతులకు డిటెన్షన్ అమలుతో అందరికీ విద్య అందించాలనే విద్యాహక్కు చట్టం స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పరిస్థితులు పాఠశాల స్థాయి విద్యార్థుల ప్రతిభాపాటవాలపై ఎక్కువగా ప్రభావం చూపుతాయని, ఈ విధానంలో నిరుపేద, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వెనకబడితే.. వాళ్ల అక్కడికే విద్యను వదిలిపెట్టి పూర్తిగా పాఠశాలలకే దూరమయ్యే ప్రమాదం ఉంటుందని అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.



డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తాం

కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న పాఠశాల స్థాయిలో బోర్డు పరీక్షలు, డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తాం.. ప్రభుత్వ పాఠశాల విద్యనే లోపభూయిష్టంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత, సదుపాయాల లేమి ఎక్కువగా ఉంది. ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు కూడా అన్ని సబ్జెక్టులు బోధించే నిష్ణాతులు లేరు.. విద్యార్థులు, తల్లిదండ్రులకు విద్యపై సరైన అవగాహన లేదు.. ఇన్ని సమస్యల మధ్య విద్యార్థి ప్రతిభను అంచనా వేయలేం. దీంతో డిటెన్షన్ అయిన విద్యార్థి బడికి పూర్తిగా దూరమయ్యే ప్రమాదం ఉంది.

- పి.సత్తయ్య, ప్రధాన కార్యదర్శి, డీటీఎఫ్



పేదలు విద్యకు దూరం..

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురానున్న 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానంతో కామన్ పరీక్షలతో పేద కుటుంబాల విద్యార్థులు విద్యకు దూరమవుతారు. పాఠశాల స్థాయిలో విద్యార్థి రాణింపునకు కుటుంబ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు కారణమవుతాయి. దీంతో కుటుంబ సమస్యల కారణంగా కూడ సరైన శ్రద్ధపెట్టని విద్యార్థులు రెండుసార్లు పరీక్ష తప్పితే ఇంటివద్దే ఉండే ప్రమాదం ఉంటుంది. దీంతో డ్రాపవుట్స్ పెరుగుతాయి. సరైన విద్యా సదుపాయాలు కల్పించడంపై శ్రద్ధలేని ప్రభుత్వం ప్రతిభ, విద్యా ప్రమాణాల పేరుతో డిటెన్షన్ విధానం అమలు చేయడం సరికాదు.

- ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి, టీఎస్ యూటీఎఫ్

ఆంజనేయుడికి వైభవంగా నాగవల్లి దళార్చనలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లి దళార్చనలు వైభవంగా జరిగాయి. పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామిని వేదమంత్రాలు, పంచామృతాలతో అభిషేకించిన అర్చకులు సింధూరం, వివిధ పూలతో అలంకరించారు. తమలపాకులతో సహస్రనామార్చనలు చేశారు. వడపప్పు, పానకం, అరటి పండ్లు నివేదన చేసి వితరణ చేశారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభువులను, బాలాలయ కవచ మూర్తులను పూజారులు ఆరాధించారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అనంతరం హోమపూజలు నిర్వహించి నిత్యకల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో జరిపారు. శివాలయంలో రామలింగేశ్వరుడికి స్మార్త పద్ధతిలో నిత్యపూజలు కొనసాగాయి. స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.4,94,516 ఆదాయం సమకూరింది.



బాలాలయంలో హుండీ లెక్కింపులు నిర్వహిస్తున్న సిబ్బంది

నేటి నుంచి పవిత్రోత్సవాలు

పంచనారసింహుడు కొలువుదీరిన యాదాద్రి క్షేత్రంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఆగమ శాస్త్ర పద్ధతిలో పవిత్రోత్సవాలు కొనసాగనున్నాయి. సంవత్సర కాలం పాటు ఆలయ పూజా పర్వాల నిర్వహణలో దొర్లిన పొరపాట్ల నివారణకు శ్రీ వైష్ణవ ఆలయాల్లో పవిత్రోత్సవాలను నిర్వహించడం సంప్రదాయం. యాదాద్రీశుడి సన్నిధిలో ఆగస్టు 2 నుంచి 4వ తేదీ వరకు పవిత్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు, ఈ మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకునే మొక్కు కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు రద్దు చేసినట్టు దేవస్థాన ఈవో గీత తెలిపారు.





ఆంజనేయస్వామికి పూజలు, బాలాలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

స్వామి హుండీల ఆదాయం రూ.76.93లక్షలు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి భక్తులు కానుకలుగా హుండీలో సమర్పించిన నగదు, నగల లెక్కింపులను మంగళవారం బాలాలయ కల్యాణమండపంలో నిర్వహించారు. స్వామికి 33 రోజుల హుండీ ఆదాయం 76లక్షల 93 వేల 440 సమకూరినట్టు, బంగారం 76 గ్రాములు, వెండి 1 కిలో 505 గ్రాములు వచ్చినట్టు దేవస్థాన ఈవో గీతారెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్కరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి : ఏబీవీపీ

చౌటుప్పల్ టౌన్: నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయాన్ని ఎదుట ధర్నా నిర్వహించారు. సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేసేంత వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ చౌటుప్పల్ బాగ్ కన్వీనర్ పోలేపల్లి నవీన్, నాయకులు వంశీ, శ్రీకాంత్, మల్లికార్జున్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడుతున్న ప్రతిపక్షాలు : ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ: నియోజకవర్గంలో చేపడుతున్న పనులకు ప్రతిపక్షాలు అడ్డుతగలడం సమజసం కాదని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అర్రూర్ గ్రామం ఊర చెరువు నుంచి జాలు కుంట వరకు సుమారు రెండు కిలోమీటర్‌ల పొడవున నిర్మించిన కాల్వ పునరుద్దరణకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బునాదిగాని కాల్వ నిర్మాణం రైతుల చిరకాల స్వప్నమని, నేడు రైతులు ఆనందంగా ఉంటున్నారన్నారు. రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాలు ఉండడం సహజమని, కొందరు నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఉనికి కోసమే తనపై అసత్య ప్రచారానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. తాను అవినీతికి పాల్పడితే సాక్షాలతో నిరూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ప్రజలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు, అన్ని గ్రామాలను నూరుశాతం అభివృద్ధి చేసుకోవాలని, దీనికి ప్రజలందరి సహకారం అవసరమన్నారు. మండలంలో చెరువుల పునరుద్ధరణకు కృషి చేస్తున్నానని, త్వరలో బీబీనగర్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసేవలు ప్రారంభం అవుతాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ గొడుగు లత, ఎంపీటీసీ బైకాని ముత్యాలు, పీఏసీఎస్ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, మత్స్యగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం భాస్కర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, డేగల పాండరీ, జక్కిడి శ్రీను, మామిళ్ల రత్నయ్య, పొల్లు కృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల

మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం జీవితాలు త్యాగం చేసిన మహనాయకుల సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బొక్క సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కోదండరాంరెడ్డి భవనంలో హరికిషన్ సూర్జిత్‌సింగ్, కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ నాయకులు గడ్డం వెంకటేష్, కోడె బాల్‌నర్సింహ, బొక్క బాల్‌రెడ్డి, నెల్లికంటి జంగయ్య, కోట రామచంద్రారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, సిల్వేరు లాలయ్య. పగిల్ల లింగారెడ్డి, నోముల క్రిష్ణారెడ్డి, బొడ్డు కిషన్, వారాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్జిత్, కృష్ణమూర్తి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఉద్యోగులు ప్రజలతో మమేకమై పనిచేయాలి
కలెక్టర్ అనితారామచంద్రన్

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో మమేకమై పనిచేస్తే గుర్తింపు వస్తుందని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. పోచంపల్లి తహసీల్దార్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా సోమవారం రాత్రి స్థానికంగా జరిగిన వీడ్కోలు సభకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, ఆర్డీవో సూరజ్‌కుమార్, ఎంపీపీ సార సరస్వతీ, జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కందాడి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అనితా రామచంద్రన్

చౌటుప్పల్‌కు చేరుకున్న లాంగ్ మార్చ్

చౌటుప్పల్: దేశంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ఎన్‌డీఏ ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు ఆఫ్తబ్ అలీఖాన్, తిరుమల్లె, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, విజ్వజిత్ కుమార్‌లు అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన లాంగ్ మార్చ్ మంగళవారం రాత్రి చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చేరుకుంది. యాత్రకు స్థానిక సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సేవ్ ఇండియా - చేంజ్ ఇండియా అనే నినాదంతో జులై 15న కన్యాకుమారిలో ప్రారంభమైన యాత్ర సెప్టెంబర్ 12న పంజాబ్‌లోని భగత్‌సింగ్ స్మృతి వనమైన హుస్సేనీవాలాలో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జెఎన్‌యూఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు అపరాజిత రాజా, విక్కి మహేశ్వరి, సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, కొండూరి వెంకటేశం, ఉప్పల ఉదయ్, కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, రెహమాన్, రామలింగం, సుధాకర్, వంశీ, అరుణ్ కుమార్, రామలింగం, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



లాంగ్ మార్చ్ బృందానికి స్వాగతం పలుకుతున్న స్థానిక నాయకులు

నాటిన మొక్కలను సంరక్షించాలి

చౌటుప్పల్ టౌన్: నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని చౌటుప్పల్ ఎస్ఐ నవీన్ బాబు కోరారు. మండల కేంద్రంలోని గణేష్ నగర్‌లో మంగళవారం నవీన్‌బాబు పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాటిన పండ్ల మొక్కలకు రక్షణ ఏర్పాటు చేసుకొని పెంచుకోవాలని ఆయన కోరారు. పచ్చదనంతో వర్షాలు కురుస్తాయని, మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హరిత మిత్ర వ్యవస్థాపకుడు రేగట్టె రాజిరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు మోటే సత్తయ్య, కెఆర్ మాధవరెడ్డి, ఉపేందర్ జీ, కాలనీ సంఘం ప్రతినిధులు ఎండి బాబా, శ్రీనివాస్, రాములు, జంగయ్య, యాదమ్మ, అన్వర్, పోలీస్ సిబ్బంది సతీష్, కాశా గౌడ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ నవీన్‌బాబు

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు జులై 31 నుంచి ఈనెల 1 వరకు బుకింగ్ చేసుకున్నా వారికి బుధవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - గౌతమ్‌నంద

శ్రీనివాస - ఫిదా

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : గౌతమ్‌నంద

కృష్ణమూర్తి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

చౌటుప్పల్ టౌన్: సీపీఎం నాయకుడు కాచం కృష్ణమూర్తి ఆశయసాదనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి బూర్గు కృష్ణారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవన్‌లో మంగళవారం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, జక్కిడి రాంరెడ్డి, రొడ్డ అంజయ్య, పాష, బత్తుల శ్రీశైలం, సైదులు, కిష్టయ్య, బాలయ్య, లక్ష్మయ్య, ప్రభాకర్, దాసు, ధర్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగరాజురెడ్డి, అంజిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రంగారెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

వలిగొండ: కాచం కృష్ణమూర్తి వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో వేముల మహేందర్, మద్దెల రాజయ్య, సుంకోజు చంద్రమౌళి, గర్దాసు నర్సింహా, దొడ్డి భిక్షపతి, కవిడె సురేష్, వేముల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

● కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్ టౌన్: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎంపీ కవితల చిత్రపటాలకు విద్యుత్ ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చెన్నోజు భూషణచారి, ఈశ్వర్, శ్యాం, యాదగిరి, నర్సింగరావు, సుదర్శనచారి, రాజు, జంగయ్య, కిషోర్, సురేష్ పాల్గొన్నారు.

● కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

భూదాన్‌పోచంపల్లి : ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తే మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు పోచంపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తంగడిపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలు మంగళవారం 11వ రోజుకు చేరాయి. కార్యక్రమంలో భిక్షపతి, మచ్చ నర్సింహ, ఓరుగంటి కృష్ణ, మీసాల గణేష్, గూరి రమేష్, చుక్క యాదయ్య, కుక్క శ్రీకాంత్, కుక్క వంశీ, కరగల్ల కుమార్, కుక్క స్వామి, చుక్క జంగయ్య, కుక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 9వ రోజుకు చేరుకున్నాయి. పీపల్‌పహాడ్ ఎంపీటీసీ కొండ యాదగిరి దీక్షలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కరుణాకర్, శ్రీనివాస్, మహేష్, బోయ యాదయ్య, పెంటయ్య, వినోద్, అంజయ్య, పరమేష్, నాగరాజు, నరేష్, మధు పాల్గొన్నారు.

● అమరుల ఆశయసాధనకు కృషిచేయాలి

సంస్థాన్‌నారాయణపురం: అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, రొడ్డ అంజయ్యలు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో దొంతగోని పెద్దులు, ఎండి పాష, పొట్ట నగేష్, చింతకాయల నర్సింహా, చెర్కుపల్లి నర్సింహా, రొమ్ముల నర్సింహా, దోనూరిలక్ష్మారెడ్డి, బద్దుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

● టీఆర్ఎస్ నూతన కార్యవర్గం

సంస్థాన్‌నారాయణపురం: నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో మంగళవారం టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామశాఖ ఎన్నికలు నిర్వహించారు. గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా తోట శివకుమార్, ఉపాధ్యక్షులుగా షేక్ జావీద్, జోకు శివరాం, ప్రధానకార్యదర్శిగా ఎర్ర కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా నల్లగంటి వేణు, సాయికుమార్, శివ, కోశాధికారిగా ప్రవీణ్, కార్యవర్గసభ్యులుగా జావీద్, రాజశేఖర్, అనిల్, వేణు,సతీష్, మణిదీప్, శేఖర్‌లు ఎన్నికయ్యారు.

● ఎక్సైజ్ పోలీసుల దాడులు

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని మర్రిబాయి తండా, సీత్యాతండా, డాకుతండా, పొర్లగడ్డ తండాలను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. పొర్లగడ్డ తండా శివారులో ముడావత్ తారియా వ్యవసాయ పొలంలో ఉన్న 2లీటర్‌ల నాటు సారా, 20లీటర్‌ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దీనికి సంబంధించి తారియాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్యగౌడ్, సిబ్బంది మురళి, బ్రహ్మం, రంగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● దాడిచేసిన వారిని సస్పెండ్ చేయాలి

చౌటుప్పల్ రూరల్: సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపై దాడులు చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి మంత్రి కేటీఆర్ తన నిజాయతీని నిరూపించుకోవాలని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. దళితులపై దాడి జరిగిన మంత్రి కేటీఆర్ నేటి వరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు.

● రుణాల దరఖాస్తు గడువు పొడిగింపు

చౌటుప్పల్ రూరల్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును ఈనెల 15 వరకు పొడిగించినట్లు ఎంపీడీవో రజిత ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్సీలు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

● భూ నిర్వాసితుల ఆందోళన బాట
● భూ సేకరణ సర్వే అడ్డగింపు
● మా జీవనాధారం ఈ భూములే
● భూమికి భూమి ఇవ్వాల్సిందే..
● ఇంటికో ఉద్యోగం : నిర్వాసితుల డిమాండ్
● పునరావాసం ఊసే లేకుండానే సర్వేపై ఆగ్రహం


గంధమల్ల రిజర్వాయర్ ప్రతిపాదిత చెరువు, (ఇన్‌సెట్లో) ముంపు ప్రభావిత గంధమల్ల గ్రామం

గంధమల్లకు దారేది..

పరిహారంకోసం నిర్వాసితుల ఆందోళన

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

ఎకరం భూమి కూడా నదీ జలాల సాగుబాటు లేని యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు అడ్డుకుంటున్నారు. తాతలు.. తండ్రుల కాలం నుంచి భూమినే నమ్ముకుని జీవిస్తున్న తమను సాగు చేసుకుంటున్న భూమికి నివసిస్తున్న ఊరికి దూరం చేస్తే ఎట్లా బతికేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పునరావాస చర్యలపై ఎలాంటి హామీ లేకుండానే కనీసం తమకు సమాచారం లేకుండా మా భూములు సర్వే చేస్తే ఎలా అంటూ సర్వే పనులను అడ్డుకున్నారు. భూమికి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ యోగ్యం గల భూమి, ఇంటికో ఉద్యోగంతోపాటు పునరావాస కార్యక్రమాలు చేపట్టిన తర్వాత భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్‌చేశారు. యాదాద్రి భువనగిరి - సిద్దిపేట సరిహద్దు గల తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సర్వే పనులకోసం వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు, రెవెన్యూ, సర్వే అధికారులను అడ్డుకుని తిప్పిపంపించారు.

జిల్లాలో భారీ రిజర్వాయర్లు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటిని అందించేందుకు ముమ్మరంగా సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోసిన నీటిని నిల్వ చేసేందుకు జిల్లాలో 21.20టీఎంసీల నీటి సామర్థ్యం గల బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లను నిర్మించేందుకు చేయడానికి సాంకేతిక, ఆర్థిక అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ, ముంపు భాదిత నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం సంసిద్ధమైంది. యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల సరిహద్దున గల గంధమల్ల వద్ద 9.81 టీఎంసీలు, జిల్లా కేంద్రానికి సమీపంలోని భువనగిరి మండలం బస్వాపూర్ వద్ద 11.39టీఎంసీల నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మించాలని నిర్ణయించారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి రూ.730కోట్ల 25 లక్షలు, బస్వాపూర్ రిజర్వాయర్, 22వేల ఎకరాల ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి రూ.1600కోట్ల98లక్షల అంచనాలతో టెండర్లు పూర్తి చేశారు.

రిజర్వాయర్లకు భూ సేకరణ

భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 3,981.20 ఎకరాల భూమిని సేకరించాలని అధికారుల ప్రాథమిక అంచనా.. 11.39టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణ కారణంగా భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్, వడపర్తి, బస్వాపూర్, యాదగిరిగుట్ట మండలం రాళ్లజనగాం పరిధిలోని లప్పానాయక్‌తండా, తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ శివారు ప్రాంతాలు ముంపు ప్రభావితం కానున్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఇక యాదా ద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గందమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రాథమికంగా 1,625 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. 9.8టీఎంసీల సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు కింద గంధమల్ల, ఇందిరానగర్, బీమరిగూడెం, చెక్కలగూడెం గ్రామాలతోపాటు వీరారెడ్డిపల్లిలో పాక్షిక రెవెన్యూ ప్రాంతం ముంపు ప్రభా వితమైతుందని భావిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రాజెక్టు కింద దాదాపు నాలుగు వేల ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

తుర్కపల్లి : గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో భాగంగా గ్రామంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు చేపట్టిన భూసర్వే పనులను ఉదయం గ్రామస్థులు రెండోరోజు మంగళవారం కూడా అడ్డుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి.. మా డిమాండ్‌ను విన్న తర్వాత ప్రభుత్వంనుంచి స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సర్వే పనులు చేపట్టనివ్వమని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ప్రస్తుతం ఉన్న గంధమల్ల చెరువును 9.8టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌గా మారిస్తే 4027ఎకరాల భూమి ముంపునకు గురికానున్నది. ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు గాను ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం సర్వే పనులను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని సర్వే పనులను అడ్డు కున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ నాగలక్ష్మి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. సర్వే పనులకు రైతులతో పలు సంప్రదింపులు జరిపి సర్వే పనులకు సహకరించాలని తహసీల్దార్ నాగలక్ష్మి రైతులను కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎంతమంది రైతుల భూములు రిజర్వాయర్‌లో పోతుందో సర్వే చేస్తేనే తెలుస్తుందని, సర్వేను ఆధారంగా చేసుకునే ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు అంచనా వస్తుందని, ఇది ప్రాథమిక సర్వే మాత్రమేనని పేర్కొన్నారు. అయినా గ్రామస్థులు ఒప్పు కోకపోవ డంతో అధికారులు వెను తిరిగారు.

రెండోరోజూ అడ్డుకున్న గ్రామస్థులు



2018 నాటికి నీరందించాలనే లక్ష్యం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల పనులను సమాంతరంగా చేపట్టి 2018 చివరి నాటికి యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందే సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్, కొండ పోచమ్మతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని గంధమల్ల బస్వాపూర్ రిజర్వాయర్లు, కాల్వల పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లోని చెరువులకు కాల్వల ద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి ముందే కాల్వల ద్వారా నీరందించి చెరువులను గోదావరి జలాలతో నింపాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా జిల్లాలోని ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజవర్గాల్లో దాదాపు 2.40లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

భూ సేకరణను వ్యతిరేకిస్తున్న నిర్వాసితులు

కాళేశ్వరం ప్రాజెక్టు కింద జిల్లాలో భారీ రిజర్వాయర్ల నిర్మాణంకోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సంసిద్ధం కాగా, అవసరమైన భూ సేకరణను ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నారు. తమకు భూములే ఆధారమని, ఈ భూములు కోల్పోతే జీవించేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. కనీసం పునరావాస చర్యలపై ఎలాంటి ప్రకటన లేకుండా ఏకంగా సర్వేకు వస్తే ఎట్లా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది అసలు తమ భూములు వదులుకొనేది లేదని బీష్మ ప్రతిజ్ఞలు చేస్తుండగా, మరికొంత మంది భూమికి భూమి ప్రత్యామ్నాయంగా చూపాలని, పూర్తిస్థాయి నష్ట పరిహారం, పునరావాస చర్యలతోపాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల్లో భూ సేకరణకు అవసరమైన సర్వే పనులను ప్రారంభించేందుకు సోమ, మంగళవారాలు గంధమల్ల గ్రామానికి వెళ్లిన ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే అధికారులను అడ్డుకున్నారు. ఒకటి రెండు రోజుల్లో రెవెన్యూ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నిర్వాసితులతో సమావేశాలు జరిపి, న్యాయమైన పరిహారం, పూర్తిస్థాయి పునరావాస చర్యలు కల్పించే దిశగా హామీఇచ్చి.. ఒప్పించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం కోసం నిర్వాసితుల పక్షాన పోరాటాలు, ఆందోళన లకు సిద్ధమవుతున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అటు గంధమల్ల రిజర్వాయర్, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్వాసితుల ఆందోళనలు ఉధృతం కానున్నాయి.

భూమికి భూమే ఇవ్వాలి



తమకు ఐదు ఎకరాల పొలం మాత్రమే ఉంది.మా తాతల ముత్తాతల కాలం నుంచిఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నాం. ఇప్పుడు పొమ్మంటే ఎక్కడికిపోవాలి. భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు కట్టిస్తేనే ఇక్కడి నుంచి పోతాం. మా పొట్ట కొట్టే రిజర్వాయర్ పనులు చేపట్టవద్దు.

- రమణబోయిన ఉప్పలమ్మ

మరో చోట భూమి ఇవ్వాలి



మా పెద్దలు సంపాదించిన భూమినే నమ్ముకుని బతుకుతున్నాం. తమకు స్థిరాస్తి ఉందనే ధీమా ఇన్నాళ్లు ఉంది. కాబట్టి మాకు కనీసం రిజర్వాయర్ నిర్మాణంలో పోతున్న భూమిలో సగమైనా మరో చోట కొనివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- శాగర్ల పరమేశ్,

దొండ సాగుకు ఏదీ భరోసా ?

● మున్నాళ్ల ముచ్చటగానే హైదరాబాద్ మార్కెట్‌కు బస్సు సౌకర్యం
● విధిలేని పరిస్థితిలో మళ్లీ దళారులను ఆశ్రయిస్తున్న దొండ రైతులు
● తీవ్ర నష్టాలతో అయోమయంలో దొండ రైతులు

దేవరకొండ : పీఏపల్లి మండలంలోని దొండ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని మార్కెట్‌కు దొండ పంట ను తరలించేందుకు ఉచితంగా ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యం మున్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దొండ రైతులు మళ్లీ దళారీలను ఆశ్రయించే దుస్థితి నెలకొంది. పీఏపల్లి మండలంలోని కొనమేకలవారిగూడెం, ఘణపురం, వద్దిపట్ల, అక్కంపల్లి, అంగడిపేట గ్రామాల్లోని ఏఎమ్మార్పీ ఆయకట్టు రైతులు 1500ఎకరాల వరకు దొండపంటను సాగు చేశారు. కానీ, మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రైతులు దళారులు చెప్పిన ధరకే 50కేజీల బస్తాకు రూ.200 నుంచి రూ.300వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు గతేడాది ప్రాజెక్టుల బాట కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా పీఏపల్లిలో కూరగాయల హబ్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు పీఏపల్లిలో రెండు ఎకరాల స్థలంలో రూ.60 లక్షల వ్యయంతో కూరగాయల హబ్ నిర్మా ణ పనులు కొనసాగుతున్నాయి. కానీ, ప్రస్తుతం మార్కెట్ ఏర్పాటయ్యే వరకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దొండ పం టలను రోడ్డుపై పారబోసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడంతో తెలంగాణ ప్రభు త్వం స్పందించింది. పీఏపల్లినుంచి హైదరాబాద్ మార్కెట్‌కు దొండ రైతులకోసం బస్సు సౌకర్యం కల్పించింది. కానీ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో దొండ రైతులకు కల్పించిన బస్సు సౌకర్యం మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. మూడు రోజులు మాత్రమే బస్సు నడిపిన మార్కెటింగ్‌శాఖ రైతులు దొండ కాయలను బస్సుల్లో హైదరాబాద్ మార్కెట్‌కు తరలించడం లేదన్న నేపంతో బస్సులను రద్దు చేశారు. దీంతో విధిలేని పరిస్థితిలో దొండ రైతులు దళారులు చెప్పిన ధరకే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎకరాకు రూ.2 లక్షల పెట్టుబడులు పెట్టి దొండ పంటలను సాగు చేసినా.. 50కేజీల బస్తాకు దళారీలు రూ.200 నుంచి రూ. 300మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఉద్యానవనశాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు సరైన సూచనలు, సలహాలు ఇవ్వకపోవడంతో నష్టపోతున్నామని రైతులు తెలుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పీఏపల్లిలోనే మార్కెట్ ఏర్పాటు చేసి రైతులనుంచి దొండ పంటను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



దొండసాగు దృశ్యం





దొండకు మద్దతు ధర కల్పించాలి



దొండ రైతులకు మద్దతు ధర ప్రభుత్వమే కల్పించాలి. పీఏపల్లిలోనే ధర నిర్ణయించి 50 కేజీల బస్తాకు రూ.800చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోతున్నారు. దొండ రైతుల సమస్యలు పరిష్కరించాలి.

- పల్లా నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి

ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి



పీఏపల్లిలోనే దొండ పంటకు ధర నిర్ణయించి.. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. గిట్టుబాటు ధర లేకపోవడంతో గత కొన్నేళ్లుగా తీవ్రంగా నష్టపోయాం. హైదరాబాద్‌కు తాత్కాలికంగా బస్సులు ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారే తప్పా రైతులకు ఎలాంటి మద్దతు ధర కల్పించడం లేదు.

- వెంకటయ్య, దొండ రైతు, కోనమేకలవారిగూడెం

సాఫ్ట్‌వేర్ శ్రామికుడు

● వినూత్నంగా కూరగాయల సాగు
● సేంద్రియ ఎరువులతో నాణ్యమైన పంట
● వంట నూనెలు కుంకుడు కాయరసం, వేప, కోడిగుడ్లు, ఎండు మట్టి, పచ్చి మట్టితో సాగు



పంటలను పరిశీలిస్తున్న రమాకాంత్



> చదువు పూర్తయిన తర్వాత ఉపాధి కోసం ఏ రంగంలోకి వెళ్లినా..మనకు ఇష్టమైన రంగంపై వైపే మనసు గుంజుతోంది. అప్పుడే సంతృప్తి ఉంటుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిది కూడా ఇదే పరిస్థితి. ఎంచక్కా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి వ్యవసాయ రంగం వైపు వచ్చారు. వినూత్న ఆలోచనలతో వివిధ పంటలను పండిస్తున్నారు. సీవీఆర్ పొన్నుస్వామిలను ఆదర్శంగా తీసుకుని సేంద్రియ పద్ధతుల్లో పండ్ల తోటలను సాగు చేస్తున్నారు. పండ్ల తోటల్లో పందిర్లు వేసి అంతర పంటగా కూరగాయలను పండిస్తు న్నారు. ఈ సాఫ్ట్‌వేర్ శ్రామికుడే హైదరాబాద్‌కు చెందిన పైడిపల్లి రమాకాంత్.

(రాజాపేట)

రామాకాంత్ కుటుంబసభ్యులు రాజాపేట మండలం బొందుగుల్ల గ్రామంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. వ్యవసాయంతో మక్కువతో రమాకాంత్ హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టారు. 20 ఎకరాల్లో మామిడి, 10 ఎకరాల్లో నిమ్మ, అయిదు ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. మామిడి, నిమ్మతోటల్లో అంతర పంటలుగా మునగ, జామ, బొప్పాయి సాగు చేస్తున్నారు. ఐదెకరాల్లో కూరగాయాలు సాగు చేస్తూ రెండెకరాల్లో రూ.4 లక్షల వెచ్చించి రాతి స్తంభాలతో పందిర్లు వేశారు. . ఈ పందిర్లలో తీగ జాతి రకానికి చెందిన సొర, బీర, కాకర సాగు చేస్తున్నారు. ఈ పందిర్ల కింద అంతర పంటగా గోరు చిక్కుడు, టమాటాలను డ్రిప్ విధానం ద్వారా సాగు చేస్తున్నారు. ఈ పండ్ల తోటలు, కూరగాయల తోటలను పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్నారు. సివిఆర్ పోన్ను స్వామి పద్ధతులను అనుసరిస్తున్నారు. వంట నూనెలు, వేపనూనె, కోడిగుడ్లు, కుంకుడుకాయలు, ఎండుమట్టి, పచ్చి మట్టి వాడుతూ రసాయన ఎరువుల వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నారు. ఎండా కాలంలో భూమిపై ఉన్న ఎండు మట్టిని, వర్షాకాలంలో భూమి లోపలి పచ్చి మట్టిని సేకరించి దానినే ఎరువులుగా వాడుతున్నారు. ఎండు మట్టితో ద్రావణాన్ని తయారు చేసి డ్రిప్ ద్వారా మొక్కలకు అందిస్తున్నారు. భూమి లోపలి పచ్చి మట్టితో ద్రావణాన్ని తయారు చేసి మొక్కలకు పిచికారి చేసి తెగుళ్లను నివారిస్తున్నారు. అదే విధంగా వంట నూనెలు, కంకుడుకాయలు, వేపనూనె, కోడిగుడ్లు వాడుతూ మరో పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఆవనూనె నువ్వుల నూనె, కుసుమ నూనె, కాటన్‌నూన్‌లో కుంకుడుగాయలు, వేప నూనె రసాలను కలిపి డ్రిప్ ద్వారా మొక్కలకు అందిస్తున్నారు. కోడిగుడ్ల, వేపనూనె కలిపి మొక్కలపై పిచికారి చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో వినూత్న పద్ధతుల్లో నాణ్యమైన దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇక్కడ పండిన కూరగాయలను హైదరాబాద్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

ప్రభుత్వం ప్రోత్సహించాలి



సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. పండించిన కూరగాయలు అమ్మడానికి ప్రత్యేక మార్కెట్ సదుపాయాన్ని కల్పించాలి. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. సివిఆర్, పొన్నుస్వామి విధానానిని మరింత ప్రచారం ల్పించాలి.

- పైడిపల్లి రమాకాంత్, సాఫ్ట్‌వేర్ రైతు



ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ------ : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: --------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: -------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : ---------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : --------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : ---------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : --------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: ---------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: --------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: --------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: ---------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: --------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: ---------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : --------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: --------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్‌ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

